## యాదాద్రీశునికి రెండు బంగారు చెడేలు, 5కలశాలు వితరణ





2లో...


# నల్లగొండ వార్త





నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం 10, డిసెంబర్ 2023 | 8 పేజీలు




# సమర్ధతకు పట్టం అనుభవానికి అందలం

## పౌరసరఫరాల మంత్రిగా ఉత్తమ్

హుజుర్‌నగర్(గరిడేపల్లి), ప్రభాతవార్త : సమర్ధతతో పాటు అనుభవం ఉంటే ఎక్కడైనా.. ఎప్పుడైన ప్రత్యేక గుర్తింపు ఉంటుంది..రాష్ట్రపతి భవన్‌లో ఛీ ఫ్ సెక్రటరీగా పనిచేసి, ఆర్మీలో యుద్ధ విమానాలకు పైలట్‌గా పనిచేసి శహబాష్ అనిపించుకుని రాజకీయాల్లోకి అరంగ్రేటం చేసిన ఉత్తముడికి కోదాడు, హుజుర్‌నగర్ ప్రజలు నీరాజనమే పట్టారు.. ఈరెండు నియోజకవర్గాల్లో వరుసగా ఆరుసార్లు ఎమ్మెల్యేగా, నల్లగొండ పార్లమెంట్ సభ్యులుగా ఒకసారి గెలిచి ఈప్రాంత రాజకీయాల్లో చరిత్ర సృష్టించారు.... ఒకసారి మాత్రమే ఓటమిని చవిచూసిన ఉత్తమ్ అనంతరం తిరుగులేని విజయాలను అప్రతిహతంగా కొనసాగిస్తూనే వస్తున్నారు. 2వ పేజీలో...



## మహాలక్ష్మి పథకం

# షూరు

### బస్సుల్లో మహిళల ఉచిత ప్రయాణం ప్రారంభం

- మాట నిలుపుకున్న ప్రభుత్వం
- హర్షం వ్యక్తం చేస్తున్న మహిళలు
- రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ప్రారంభం

ప్రభాతవార్త, సూర్యాపేట : ఎన్నికలకు ముందు కాంగ్రెస్ మేనిఫెస్టోలో పేర్కొన్న ఆరు గ్యారెంటీలలో రెండు గ్యారెంటీలను శనివారం ప్రభుత్వం ప్రారంభించింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పథకాన్ని ప్రారంభించి ప్రజలకు ఇచ్చిన మాటను నిలుపుకున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఈ రెండు గ్యారెంటీలు ప్రారంభమయ్యాయి. ప్రజలకు ఇచ్చిన హామీని నిలుపుకోవడం పట్ల మహిళలు హర్షం ప్రకటిస్తున్నారు. పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో రాష్ట్రంలో ఎక్కడికైనా ప్రయాణించవచ్చు. జీరో టికెట్ ఇస్తున్నారు. శనివారం మధ్యాహ్నం తరువాత మహిళలు బస్సుల్లో ఉచితంగా ప్రయాణించేందుకు అనుమతించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఏడు ఆర్టీసి డిపోలు ఉన్నాయి. కోదాడ, సూర్యాపేట, మిర్యాలగూడ, నల్లగొండ, నార్కెట్‌పల్లి, దేవరకొండ, యాదగిరిగుట్ట బస్ డిపోలు ఉన్నాయి. 2వ పేజీలో...

# ఎమ్మెల్యేల ప్రమాణ స్వీకారం





ప్రభాతవార్త, సూర్యాపేట : ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఎన్నికల్లో గెలుపొందిన ఎమ్మెలేలంతా శనివారం రాష్ట్ర శాసనసభలో ప్రమాణ స్వీకారం చేశారు. ప్రొటెం స్పీకర్ అక్బరుద్దీన్ వారితో ప్రమాణ స్వీకారం చేయించారు. మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యేలు పద్మావతిరెడ్డి, గుంతకండ్ల జగదీష్‌రెడ్డి, వేముల వీరేశం, మందుల సామేలు, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, బాలునాయక్, కుందూరు జయవీర్‌రెడ్డి, బత్తుల లక్ష్మారెడ్డి, బీర్ల అయిలయ్య, కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిలు ప్రమాణ స్వీకారం చేశారు.




## సమర్ధతకు పట్టం ..... అనుభవానికి అందలం...

మొదటి పేజీ తరువాయి

రెండు నియోజకవర్గాల్లోని ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేశారు.... హుజూర్‌నగర్ నియోజకవర్గం నుంచి అధిక మెజార్టీతో విజయంసాధించిన కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు సి డబ్ల్యూసి కమిటి సభ్యులు నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి రెండవసారి మంత్రి పదవి వరించింది. ఈమేరకు శనివారం మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి పౌరసరఫరాల,ఇరిగేషన్ శాఖలను కేటాయిస్తు ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులను విడుదల చేసింది.ఎంతో ప్రాధాన్యత ఉన్న పౌరసరఫరాల, ఇరిగేషన్ శాఖలను ఉత్తమ్ కేటాయించడం ఆయన సమర్థతకు నిదర్శనంగా నిలుస్తుంది. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో కిరణ్ కుమార్‌రెడ్డి కెబినెట్‌లో గృహ నిర్మాణ శాఖ మం త్రిగా పనిచేశారు. మొదట కోదాడులో పోటీచేసి హుజూర్‌నగర్ నియోజకవర్గం కావటంతో ఇక్కడి నుంచి పోటీ తన విజయాలను నమోదు చేసుకుంటు వస్తున్నారు. ఈప్రాంతంలో అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిన ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని ప్రతి ఎన్నికల్లో ఇక్కడి ప్రజలు ఆదరిస్తూనే ఉన్నారు. 1994 ఎన్నికల్లో కోదాడు నుంచి ఎమ్మెల్యేగా పోటీచేసి ఓటమి పాలయ్యారు. అనంతరం కోదాడ నుంచే 1999, 2004 సంవత్సరాల్లో పోటీచేసి విజయం సాధించారు. ఇక అక్కడి నుంచి ఇప్పటి వరకు ఓటమి అంటే తెలియకుండా రాజకీయాల్లో తన శక్తి సామార్థ్యాలను, చతురతను చూపించుకుంటు ప్రజల మన్నన పొందుతు కాంగ్రెస్‌పార్టీ నాయకులకు,కార్యకర్తలకు వెన్నుముకలా నిలిచి తన విజయయాత్రను సాగిస్తున్నారు. 2009 సంవత్సరంలో మొదటిసారిగా హుజూర్‌నగర్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థిగా పోటీచేసి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. అప్పట్లో కిరణ్ కుమార్‌రెడ్డి ప్రభుత్వంలో మంత్రిగా పనిచేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం 2014,2018 సంవత్సర ంలో టిఆర్ఎస్ గాలిలో కూడా కాంగ్రెస్ పార్టీ నుంచి విజయాలు నమోదుచేశారు. దీంతోపాటు 2015 నుంచి 2021 వరకు తెలంగాణ రాష్ట్ర పిసిసిగా పనిచేసి కాంగ్రెస్‌పార్టీలో అధికసమయం పిసిసిగా కొనసాగిన వ్యక్తిగా ఆ పార్టీ చరిత్రలో సుస్థిరస్థానం ఏర్పాటుచేసుకున్నారు. ఒక సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నుంచి ముఖ్యమంత్రి రేసు లో నిలిచే స్థానాన్ని సంపాదించుకున్నారు. పార్టీలో నిజాయతీకి,నిబద్ధతకు,క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచిన ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కాంగ్రెస్‌పార్టీ అధిష్ఠానానికి గాంధీ కుటుంబానికి విధేయుడుగా పేరు తెచ్చుకున్నారు.ఎమ్మెల్యేగా ఉన్న మంత్రిగా ఉన్నా ఈప్రాంత అభివృద్ధికి ఎనలేని కృషి చేసిన ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి మరోసారి మం త్రిగా అవకా శం వచ్చింది. దీంతో మళ్లి ఈప్రాంత అభివృద్ధికి కృషి చేస్తాడనే నమ్మకం ప్రజల్లో,కార్యకర్తలలో బలంగా ఉంది. నేడు ఎంతో ప్రాధాన్యత కలిగిన పౌరసరఫరాలు,నీటిపారుదల శాఖల మంత్రిగా అవకాశం లభించటం ఆయన స మర్థతకు, రాజకీయ అనుభవానికి గుర్తింపుగా భావించవచ్చు...

# మహాలక్ష్మి పథకం షూరు

మొదటి పేజీ తరువాయి

ఆయా బస్ డిపోల్లో ప్రజాప్రతినిధులు, కలెక్టర్లు, ఆర్టీసి అధికారులు మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభించారు. సూర్యాపేటలో కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ ఈ పథకాన్ని ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా మహాలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టడంతో మహిళలు, ట్రాన్స్‌జెండర్లకు ఉచిత బస్సు ప్రయాణం కలిగిందని కలెక్టర్ అన్నారు. ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. సూర్యాపేట డిపోకు ఎక్స్‌ప్రెస్ బస్సులు 45, పల్లెవెలుగు 62, కోదాడకు ఎక్స్‌ప్రెస్ బస్సులు 18, పల్లెవెలుగు 40 మొత్ంగా 165 బస్సులు ఉన్నట్లు తెలిపారు. ఉచిత ప్రయాణ సౌకర్య బ్రోచర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. అదే విధంగా రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య సహాయం రూ. 10 లక్షలును కలెక్టర్ వెంకట్రావ్ ప్రారంభించారు. పథకం పేదలకు వరమన్నారు. ఈ పథకం ద్వారా రూ. 10 లక్షల వరకు వైద్య సహాయం అందుతుందన్నారు. జిల్లా కేంద్రంలోని ఏరియా ఆసుపత్రితో పాటు హుజూర్‌నగర్, కోదాడ ఏరియా ఆసుపత్రులలో మెరుగైన వైద్య సేవలు అందించనున్నట్లు, అర్హులైన ప్రతి ఒక్కరు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కోదాడ, హుజూర్‌నగర్‌లలో పనిచేస్తున్న వైద్యులకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు, వైద్య వృత్తి పవిత్రమైనందున వైద్యులు నిరంతరం సేవలందించాలని కలెక్టర్ కోరారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకంతో కార్పోరేట్ ఆసుపత్రుల్లో ఉచిత వైద్య సేవలు పొందవచ్చు. వైద్యాధికారులు కూడా ప్రజలకు ఈ పథకంపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పిస్తున్నారు. గత ప్రభుత్వం అందజేసిన ఆర్థిక సహాయం సరిపోకపోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 10 లక్షలు వైద్య సౌకర్యం నిమిత్తం అందజేసేందుకు ముందుకొచ్చింది. పేదలకు ఎంతగానో ఉపయోగపడనుంది. నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో కూడా పథకాలను ప్రారంభించారు. బ్రోచర్లను ఆవిష్కరించారు. మహాలక్ష్మి పథకం ప్రారంభంతో మహిళలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఉచితంగా ఆర్‌టిసి బస్సుల్లో ప్రయాణించే సౌకర్యం కలగడంతో వారి ఆనందానికి అవధులు లేవు. ప్రభుత్వంపై భారం పడుతున్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన మాట నిలుపుకునేందుకు ఆరు గ్యారెంటీలను సమర్థవంతంగా అమలు చేసే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టింది.





# నూతన పథకాలతో ప్రజలకు మేలు

### స్థానిక సంస్థల కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్



**ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు,మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ వసతి కల్పిస్తూ అందుబాటులోకి తెచ్చిన మహాలక్ష్మి పథకాలను జిల్లా స్థాయిలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ శనివారం లాంఛనంగా ప్రారంభించారు. నల్గొండ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ముందుగా రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం 5 లక్షల నుండి 10 లక్షల రూ.లకు పరిమితి పెంపు పోస్టర్ ఆవిష్కరించి, పథకాన్ని ప్రారంభించిన అనంతరం మహాలక్ష్మి పథకానికి శ్రీకారం చుట్టారు.మహిళలకు ఉచిత ప్రయాణ వసతి కల్పిస్తూ ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్సుకు స్థానిక సంస్థల కలెక్టర్ పచ్చ జెండా ఊపి పథకాన్ని ప్రారంభించారు. మహిళలు, బాలికలు, విద్యార్థినులతో కలిసి జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రినుండి క్లాక్‌టవర్ వరకు కలెక్టర్ సైతం బస్సులో ప్రయాణం చేశారు.బస్సులోని మహిళలకు ఎలాంటి చార్జీలు లేకుండా జీరో ఫేర్‌తో కూడిన మహాలక్ష్మి టికెట్ లను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్వయంగా అందజేశారు. ఈసందర్భంగా ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది.ఉచిత రవాణా వసతిని అందుబాటులోకి తేవడంపై మహిళలు హర్షాతిరేకాలు వెలిబుచ్చుతూ, ప్రభుత్వానికి అనుకూలంగా నినాదాలు చేశారు.ఈకార్యక్రమాల్లో ఆర్టీసీ ఆర్.ఎం శ్రీదేవి, డి.ఎం.రాంమోహన్‌రెడ్డి, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.లచ్చు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ డిప్యూటీ డి.యం.హెచ్.ఓ డాక్టర్ వేణుగోపాల్, డిఆర్‌డిఓ కాళిందిని,డిసిహెచ్ఎస్. డా.మాతృ, మెప్మా పి.డి.కరుణాకర్,డిపిఆర్ఓ పి.శ్రీనివాస్ పాల్గొన్నారు.



## డీసీపీ ప్రకాష్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కంచుకట్ల సుభాష్



**మర్రిగూడ, డిసెంబర్ 9 ప్రభాతవార్త**

డీసీపీ ప్రకాష్‌రెడ్డిని తెలంగాణ రాష్ట్ర ఫ్లోరోసిస్ విముక్తి పోరాట సమితి కన్వీనర్ కంచుకట్ల సుభాష్ శనివారం హైద్రాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నల్లగొండ జిల్లాలోని ఫ్లోరైడ్ ప్రాంత గ్రామాల వివరాలు తెలుసుకుని పోలీస్ శాఖ తరపున ఫ్లోరోసిస్ భాదితులకు ఎలాంటి సేవలు అందించవచ్చో అడిగి తెలుసుకున్నారు. గతంలో ఫ్లోరోసిస్ రక్కసికి బలికాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవచ్చనే వివరాలను చర్చించి మునుగోడు, దేవరకొండ నియోజకవర్గాల్లోని గ్రామాల ప్రజలను వాహనాల ద్వారా మర్రిగూడ మండల కేంద్రానికి తరలించి మెగా హెల్త్ క్యాంపును ఏర్పాటు చేయించారు. అదే విధంగా వాసవి హాస్పిటల్స్, నిమ్స్ ఆసుపత్రిలో జిల్లా వైద్య విధాన పరిషత్ డాక్టర్లు పెద్ద ఎత్తున పాల్గొని సుమారు 10 వేల మంది ఫ్లోరోసిస్ వ్యాధిగ్రస్తులకు వైద్య పరీక్షలు చేయించి ఉచిత మందులను అందజేశారు. అదే విధంగా ఆపరేషన్లు అవసరం ఉన్న వారికి హైద్రాబాద్‌లోని కేర్ ఆసుపత్రికి తరలించి ఎముకల ఆపరేషన్లు చేయించారు. భవిష్యత్ తరాలు ఫ్లోరోసిస్ వ్యాధికి గురి కాకుండా 25 గ్రామాల్లో పోలీస్ జనమైత్రి నామకరణం చేసి వాటర్ ఫిల్టర్‌లను గ్రామ గ్రామాన ప్రారంభించారు. ఫిల్టర్ నీటిని సేవించిన ప్రజలు ఆరోగ్యకరంగా ఉన్నారనే విషయాన్ని ఆయనతో ఈ సందర్భంగా చర్చించారు.

## యాదాద్రీశునికి రెండు బంగారు చెడేలు, 5కలశాలు వితరణ



**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:** యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారికి హైదరాబాద్‌కు చెందిన మహాలక్ష్మి గ్రూప్ కంపెనీ అధినేతలు రెండు బంగారు చెడేలు, 5 కలశాలు బహూకరణ చేశారు. ఇనుకొండ చంద్రారెడ్డి లక్ష్మీ దంపతులు రూ.2లక్షల విలువ చేసే రెండు కేజీల ఐదు వెండి



కలశాలను వితరణ చేశారు. మహాలక్ష్మి గ్రూప్ కంపెనీ చైర్మన్ వినుకొండ చంద్రారెడ్డి, ప్రతినిధులు రెండు బంగారు పూతతోగల చెడేలను స్వామివారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ డీఈఓ దోర్బల భాస్కర్, ఆలయ ఏఈఓ గజవెల్లి రఘు, ఆలయ సూపరిడెంట్ సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సోనియమ్మ పాలనలోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యం

-వడ్త్య దేవేందర్ నాయక్

చింతపల్లి ప్రభాతవార్త:



స్వరాష్ట్ర కాంక్ష నేరవేర్చి, 4 కోట్ల మంది ప్రజల స్వప్నం సాకారం చేసిన తెలంగాణ తల్లి సోనియా గాంధీ తోటే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని దేవరకొండ మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్త్య దేవేందర్ నాయక్ అన్నారు. సోనియాగాంధీ 72వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని చింతపల్లి మండలం దేన్యతండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం దేవరకొండ మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్త్య దేవేందర్ నాయక్‌ని మర్యాదపూర్వకంగా కలిసి వారిని శాలువాతో సన్మానించి మిఠాయిలు పంచుతూ ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ ఏర్పాటుకు కృషి చేసిన మహనీయురాలు ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో పదికాలాలపాటు సుఖంగా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు రమావత్ శ్రీను నాయక్, బగ్గు నాయక్, భాషు నాయక్, హరి నాయక్, హన్మ నాయక్, యువజన నాయకులు అనిల్ నాయక్, కొన్ రెడ్డి సోమలింగం, వంకేశ్వరం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి పథకాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలి

-ముచర్ల భాగ్యలక్ష్మి

చింతపల్లి ప్రభాతవార్త:



ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం పథకం అమల్లోకి రావడంతో ఆడబిడ్డలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. బస్సులు, బస్టాండ్లు సందడిగా మారాయి. కండక్టర్లు మహిళలకు జీరో టికెట్ అందిస్తున్నారు. ఎలాంటి గుర్తింపు కార్డు లేకపోయినా అనుమతిస్తున్నారు. వారం తర్వాత ఐడీ కార్డు చూపించాల్సి ఉంటుందని చెబుతున్నారు. ఈ పథకం ఆర్థిక భారాన్ని తగ్గిస్తుందని మహిళలు ఆనందపడుతున్నారు. బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం స్కీం ప్రవేశపెట్టిన సందర్భంగా చింతపల్లి గ్రామ సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి సతీమణి ముచ్చర్ల భాగ్యలక్ష్మి బస్సులో ఉచితంగా ప్రయాణించి తన అనుభూతిని తోటి మహిళలతో పంచుకుంటూ హర్షం వ్యక్తం చేశారు. మాట నిలబెట్టుకున్న రేవంతన్నకు కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మహాలక్ష్మి పథకాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఆర్టీసి బస్టాండ్‌లో..సిఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

మిర్యాలగూడ క్రైం, డిసెంబర్ 9 ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి 6 గ్యారంటీలలో భాగంగా మహాలక్ష్మి పథకం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రారంభించారు. శనివారం మిర్యాలగూడ ఆర్టీసి బస్సు స్టేషన్లో కాంగ్రెస్ మహిళా కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు సిఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. మహిళలకు ప్రాధాన్యత కల్పించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, తమ్మడబోయిన అర్జున్, మహిళా కౌన్సిలర్లు చల్లా నాగమ్మవెంకన్నయాదవ్, కొమ్మన నాగలక్ష్మి, పందిరి అనిత, గుంజ చంద్రకళశ్రీనివాస్, మైనార్టీ నాయకులు ఎండి గౌస్, దుర్గారెడ్డి, శంకుతలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సోనియా గాంధీ 72వ జన్మదిన వేడుకలు

-సోనియా గాంధీ చిత్ర పటానికి క్షీరాభిషేకం

-బాణా సంచా కాలుస్తూ సంబరాలు

చింతపల్లి ప్రభాతవార్త:

చింతపల్లి మండల కేంద్రంలో సోనియా గాంధీ 72వ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సోనియమ్మ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేసి పార్టీ శ్రేణులంతా కదంతొక్కి బాణ సంచ కాలుస్తూ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చింతపల్లి మండల ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్ హాజరై, మాట్లాడుతూ.. స్వరాష్ట్ర కాంక్ష నేరవేర్చి 4 కోట్ల మంది ప్రజల స్వప్నం సాకారం చేసిన తెలంగాణ తల్లి సోనియా గాంధీకి మండల పార్టీ తరపున హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. దేవరకొండ ఖిల్లాపై కాంగ్రెస్ జెండా ఎగరేసి బాలు నాయక్ అధ్యధిక మెజారిటీని ఏవిధంగా అందించారో అదే జోష్‌తో రానున్న సర్పంచ్, ఎంపీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎలక్షన్లలో కూడా అదే విధంగా కష్టపడి పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ లింగంపల్లి వెంకటయ్య, చింతపల్లి గ్రామశాఖ



అధ్యక్షుడు గోవిందు రవి, ఎంపీటీసీ సదానందం, కుర్మేడు సర్పంచ్ రాటకొండ రుద్రమదేవి ప్రసాద్, సాయిరెడ్డి గూడెం సర్పంచ్ కేశగోని రవీందర్ గౌడ్, బాలాగోని జంగయ్య, రవీందర్ గౌడ్, కో ఆప్షన్ జహంగీర్, ఉపసర్పంచ్ సలీం, రియాజ్ పాషా, గడ్డం పురుషోత్తం రెడ్డి, దాసరి శ్రీనివాస్, పాలగోని వినోద్ గౌడ్, సిద్ధిక్ బాబా, కాసారపు శ్రీను, నర్సింహా, రాధాకృష్ణ, కంబాలపల్లి ఎంపీటీసీ స్వాతి గిరి, కొండల్ మాజీ జడ్పిటీసీ హరి నాయక్, పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 11న కార్తీక సోమవారం ప్రత్యేక పూజలు

రుద్రాభిషేకం,సామూహిక సత్యనారాయణ స్వామివ్రతాలు

కట్టంగూర్, డిసెంబర్ 9, ప్రభాతవార్త

ఉమ్మడి నల్లగొండ జిల్లాలోనే ఏకైక శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆలయంగా ప్రసిద్ధిగాంచిన కట్టంగూరు మండల కేంద్రంలోని పురాతన శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి వారి ఆలయంలో పవిత్ర కార్తీక మాస పర్వదినాలను పురస్కరించుకొని ప్రతినిత్యం ప్రాతఃకాల, సంధ్య పూజా కార్యక్రమాలు నిర్విఘ్నంగా కొనసాగుతున్నాయి. ప్రతిరోజు పరమశివునికి అభిషేకాలు, సంధ్యా సమయంలో ఆకాశ దీప కార్యక్రమం నిత్య కృత్యంగా కొనసాగుతూ ఆధ్యాత్మికత ఉట్టిపడుతోంది. ప్రతి ఏకాదశి పర్వదినం రోజున శ్రీ లక్ష్మీనారాయణ స్వామివారి మహా యజ్ఞ కార్యక్రమం కూడా నిర్విఘ్నంగా కొనసాగుతూ విజయవంతంగా ద్వాదశ యజ్ఞాలు పూర్తయ్యాయి. ప్రతినిత్యం ప్రత్యేక పూజా కార్యక్రమాలతో లక్ష్మీనారాయణ స్వామివారి ఆలయం ప్రధాన ఆలయాలకు దీటుగా బాసిల్లుతోంది. కార్తీక చివరి సోమవార పర్వదినాన్ని పురస్కరించుకొని ఈనెల 11వ తేదీన ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలతో మారుమోగనుంది. సోమవారం రోజున ఉదయం ఏడు గంటలకు పరమశివునికి మహా రుద్రాభిషేకం, అనంతరం 9 గంటలకు కార్తీక మాస పర్వదినాన విశేష ఫలితాన్ని అందించే సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రత కార్యక్రమం, అనంతరం పరమశివునికి ప్రీతిపాత్రమైన సోమవారం రోజున శ్రీ శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని, అనంతరం కార్తీక మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ పూజారి శ్రీ రామడుగు శ్రీనివాస శర్మ తెలిపారు. ఈ పూజా కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భగవత్ కృపకు పాత్రులు కావాలని కోరారు. కళ్యాణం, సత్యనారాయణ స్వామి వ్రత కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆసక్తిగల భక్తులు తనను సంప్రదించాలని కోరారు.

## ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 9 ప్రభాతవార్త

కాంగ్రెస్‌పార్టీ అధినేత్రి,ఏఐసిసి మాజీ అధ్యక్షురాలు శ్రీమతి సోనియాగాంధీ జన్మదిన వేడుకలను శనివారం కాంగ్రెస్‌పార్టీ నాయకులు ఇందిరాసెంటర్‌లో కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేసి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి సోనియా గాంధీ సేవలు గొప్పవన్నారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో సోనియమ్మ పాత్రను తెలంగాణ ప్రజలు గుండెల్లో ఉంచుకున్నారన్నారు.దేశంలో అన్నివర్గాల సంక్షేమం కోసం సోనియాగాంధీ నేతృత్వంలోని కాంగ్రెస్‌పార్టీ కృషి చేస్తుందన్నారు.సోనియా నాయకత్వంలో వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణలో విజయంసాధించిన విధంగానే కేంద్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడటం ఖాయమన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్,ఎంపిపిగూడెపు శ్రీనివాస్,మాజీ



మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్,ఎండి.అజీజ్‌పాషా,సుంకరి శివరాంయాదవ్, జక్కుల మల్లయ్య, ముశం సత్యనారాయణ,తేజావత్ రవినాయక్, సైదులునాయక్, బెల్లంకొండ వెంకటనారాయణ,బచ్చు రామారావు,పిట్టల రవి, కుక్కడపు మహేష్‌గౌడ్,ఎం.ఎ.మజీద్,పాశం రామరాజు,కోల మట్టయ్య, బొడ్డు గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

## సాయి నాధుడిని దర్శించుకున్న న్యాయ మూర్తులు

చింతపల్లి ప్రభాతవార్త:



చింతపల్లి మండల కేంద్రంలోని శ్రీ సాయి సన్నిధి దేవాలయంలో శనివారం నల్గొండ జిల్లా ప్రిన్సిపాల్ జడ్జి నాగరాజు, దేవరకొండ ప్రిన్సిపాల్ జడ్జీ రవీందర్‌లు సాయి దేవాలయాన్ని సందర్శించి, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయ సిబ్బంది వారిని శాలువాతో ఘనంగా సన్మానించి, బాబా చిత్రపటాన్ని అందజేశారు. వారి వెంట దేవరకొండ న్యాయవాదులు రమశంకర్, ఉమా మహేశ్వర్, మాడెం రాములు, బొడ్డు ఆంజనేయులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి యోగ పోటీలు ప్రారంభం

మిర్యాలగూడ రూరల్, డిసెంబర్ 9 ప్రభాతవార్త

మిర్యాలగూడ పట్టణంలోని ఎంజెపిటిబిసిడబ్ల్యూఆర్ఎస్/జెసి దామరచర్ల పాఠశాలలో ఎస్‌జిఎఫ్ యు-19 రాష్ట్రస్థాయి యోగా పోటీలను కళాశాల ప్రిన్సిపాల్ కె.నర్సింహ్మారెడ్డి ప్రారంభించారు. ఈ పోటీలకు వివిధ జిల్లాల నుండి 120మంది క్రీడాకారులు పాల్గొన్నారు. అనంతరం నర్సింహ్మారెడ్డి మాట్లాడుతూ యోగ ప్రాముఖ్యతపై వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడా కార్యదర్శి కె.ఇందిరారెడ్డి, అబ్జర్వర్ సతీష్, మాజీ ఎస్‌జిఎఫ్ కార్యదర్శి కె.నర్సిరెడ్డి, పిఇటిలు యుగేందర్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, ధర్మేందర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, వివిధ జిల్లాల కోచ్‌లు, మేనేజర్లు, క్రీడాకారులు పాల్గొన్నారు.



# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

కోదాడ రూరల్, డిసెంబర్ 9 ప్రభాతవార్త



ఎఐసిసి మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ జన్మదిన వేడుకలను శనివారం పట్టణంలో, మండలంలోని వివిధ గ్రామాల్లో కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించుకున్నాయి. కాంగ్రెస్ పార్టీ పట్టణ విభాగం ఆధ్వర్యంలో పట్టణంలోని రంగా థియేటర్ చౌరస్తా వద్ద సోనియా చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ జన్మదిన వేడుకలను రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండవ రోజునే జరుపుకోవడం సంతోషకరమన్నారు. ఎవరు ఏది మాట్లాడినా తెలంగాణ ఇచ్చిన దేవత సోనియా గాంధీనే అన్నారు. రాష్ట్రంలో ఏర్పాటు అయిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యంలో సుభిక్షంగా ప్రజలు ఉండే విధంగా పాలన ఉంటుందన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల ఆశలను, కోరికలను తీర్చే విధంగా ప్రభుత్వ విధానాలు రూపొందించబడతాయన్నారు. రాష్ట్ర ప్రజలందరూ ప్రభుత్వ విధానాలను అవగతం చేసుకుంటూ ప్రభుత్వానికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు వంగవీటి రామారావు, టిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, పట్టణ కోశాధికారి గరిణె శ్రీధర్, నాయకులు బషీర్, పార సీతయ్య, డేగ శ్రీధర్, కందుల కోటేశ్వరరావు, తెప్పని శ్రీనివాసరావు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

అనంతగిరి, డిసెంబర్ 9 ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియా గాందీ పుట్టిన రోజు వేడుకలను శనివారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముసు ౖ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాష్ట్ర మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డిల ఆదేశాల మేరకు కోదాడ డిపోలో ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ఒకటైన మహిళలకు సోనియాగాంధీ పుట్టినరోజు కానుక ఆర్టీసి బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం అమలు చేశారని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం పేద ప్రజల కోసం ప్రవేశపెట్టిన ఈ పథకాన్ని మహిళలు సద్వి నియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చుండూరు వెంకటేశ్వరరావు, బుర్ర పుల్లారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గునుకుల గోపాల్‌రెడ్డి, నాగుల్ మీరా, ఈదుల కృష్ణయ్య, గుర్రం వెంకటరెడ్డి, జొన్నలగడ్డ కోటేశ్వర రావు, బాబూరావు, రామ కోటయ్య, దారావత్ సైదులు, రాఘవరెడ్డి, పరశురాములు, హత్యానాయక్, కనగాల వీరయ్య, బోర వెంకటేశ్వర్లు, హరిప్రసాద్, జా ్ఞనేందర్‌రెడ్డి, ముత్తినేని కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మహాలక్ష్మి పథకం ప్రారంభం

కోదాడ రూరల్, డిసెంబర్ 9 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ఒకటైన ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం పథకం రాష్ట్ర వ్యాప్తంగా శనివారం మద్యాహ్నం ప్రారంభించబడింది. ఇందులో భాగంగా కోదాడ బస్ డిపోలో ఆర్డీవో సూర్యనారాయణ ముఖ్య అతిధిగా పాల్గొని పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మహిళలకు సున్నా విలువ కలిగిన టికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం మహిళల పాలిట వరం అన్నారు. విద్యార్థినిలు, ప్రైవేట్ ఉద్యోగినిలు, గృహిణులకు ఈ పథకం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కాంగ్రెస్ అధికారం చేపట్టిన రెండవ రోజే ప్రకటించిన ఆరు గ్యారెంటీలలో రెండు పథకాలను శనివారం నుండే అమలు చేయడం కాంగ్రెస్ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను తీర్చే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ శ్రీహర్ష, నాయకులు లక్ష్మీనారాయణరెడ్డి, వంగవీటి రామారావు, పార సీతయ్య, బషీర్, బాల్‌రెడ్డి, చింతలపాటి శ్రీనివాసరావు, వంగవీటి గురునాధం, గరిణె శ్రీధర్, ఓరుగంటి పాండు, కనమర్లపూడి వెంకన్న, షమీ ఇతర నాయకులు పాల్గొన్నారు.

# సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

నడిగూడెం, డిసెంబర్ 9 ప్రభాతవార్త

మండల కేంద్రమైన నడిగూడెంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ 78వ జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేశారు. స్వీట్లు పంపిణీ చేశారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బూతుకూరి వెంకటరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి సోనియా గాంధీ రుణం తీర్చుకున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు సమాన న్యాయం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో రాష్ట్ర అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఏపూరి సుధీర్, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు బడేటి వెంకటేశ్వర్లు, సర్పంచ్‌లు గడ్డం నాగలక్ష్మి మల్లేష్‌యాదవ్, గుర్రం నీలిమా గాంధీ, ఎంపిటిసి గుండు శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు రమేష్‌ప్రసాద్, బాణాల నాగరాజు, భిక్షపతి, రేపాల పురుషోత్తం, పందిరి వెంకటరెడ్డి, అంజి, పల్లపు శ్రీనివాస్, గుండు విజయరామారావు తదితరులు పాల్గొన్నారు.



# ఆర్టీసి బస్సుల్లో మహిళలకు ఉచిత బస్ ప్రయాణం ప్రారంభం

మర్రిగూడ, డిసెంబర్ 9 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత ్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో భాగంగా మహిళలకు ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణం సదుపాయాన్ని కల్పించింది. దీనిలో భాగంగా శనివారం మండల పరిధిలోని మేటిచంద్రాపురం గ్రామంలో సర్పంచ్ జంగిలి లక్ష్మీప్రసన్న రవి ప్రారంభించారు. మేటిచందాపురం గ్రామం నుండి ఇబ్రహీంపట్నం వెళ్లే బస్సులో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏర్పుల యాదయ్య, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# భీమా సౌకర్యాన్ని ఉపయోగించుకోవాలి

నడిగూడెం, డిసెంబర్ 9 ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పోస్టాఫీస్ ఇన్స్యూరెన్స్‌కు సంబంధించి పోస్టల్ శాఖ అధికారులు మండలంలోని చెన్నకేశవాపురం గ్రామంలో ప్రమాదభీమాపై శనివారం అవగాహన కల్పించారు. రూ. 399లకు రూ. 10 లక్షల ప్రమాద భీమా పొందవచ్చన్నారు. 18-65 సంవత్సరాల్లోపు వారికి ఇన్స్యూరెన్స్ చేశారు. పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో కరివిరాల బ్రాంచ్ పోస్టుమాస్టర్ షేక్ కౌసర్, సిబ్బంది వీరబాబు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌కెఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో భాదిత కుటుంబానికి బియ్యం అందజేత

మునగాల, డిసెంబర్ 9 ప్రభాతవార్త



మండల పరిధిలోని మాధవరం గ్రామానికి చెందిన మర్రి మలమ్మ కుటుంబానికి శనివారం ఎన్‌కెఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో 100 కెజిల బియ్యాన్ని అందజేశారు. భాదిత కుటుంబానికి అండగా ఎన్‌కెఆర్ ట్రస్టు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతిని తెలియజేసి సహాయాన్ని అ ందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌కెఆర్ ట్రస్టు సభ్యులు, ఎలకా కవిత, లింగారెడ్డి, వీరకర్ణ, సాగర్, పాపయ్య, కృష్ణారెడ్డి, గ్రామ పెద్దలు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

- తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చిన మహనీయురాలు సోనియాగాంధీ
- కాంగ్రెస్ పార్టీ మండల అధ్ యక్షుడు బీమనపల్లి సైదులు

**మునుగోడు డిసెంబర్ 9 ప్రభాతవార్త:** 60ఏళ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చిన మహనీయురాలు జన్మదినం పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మహాలక్ష్మి ౖ పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,నిరుపేదలకు రూ.10లక్షల ఆరోగ్యశ్రీ పథకం ప్రారంభించడం ప్రజల మనసుల్లో గుర్తుండి పోతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్ యక్షుడు బీమనపల్లి సైదులు అన్నారు.శనివారం మండల కమిటిఆధ ్వర ్యంలో పార్టీ అధినేత్రి సోనియా గాంధీ 77వ జన్మదిన వేడుకలను మండలకేంద్రంలోని అంబేద ్ౖకర్ చౌరస్తాలో కేక్ కటింగ్ చేసి స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ దేశానికి ప్రధాని అయ్యే అవకాశాన్ని త్యాగం చేసి బడుగు, బలహీన వర్గాలు ఉన్నత శిఖరాలు అధిరోహించాలని దళితబిడ్డకు పార్టీ పగ్గాలు అప్పగించిన గొప్ప నాయకురాలు సోనియాగాంధీ అన్నారు.ఈ కార్య క్రమంలో బ్లాక్ కాంగ్రెస్‌మండల అధ్యక్షుడు పాల్వాయి చెన్నారెడ్డి, మాజీఎంపిపి పొలగోని సత ్యం,నన్నూరి విష్ణువర్ధన్‌రెడ్డి,పాలకూరి యాదయ్య,మేకల యాదయ్య,ఎండి.రఫీక్,తాటికొండసైదులు,పందుల పర్వతాలు, బొడ్డు యాదయ్య, పందుల భాస్కర్, జిట్టగోని యాదయ్య, మాదగోని రాజేష్, సాగర్ల లింగస్వామి, బండారు మల్లేష్, అబ్బరబోయిన బాలకృష్ణ, విజయ్, కందుల సూర్య ప్రకాశ్, నక ౖ వెంకన్న, బోయపర్తి లింగయ్య, కాటం వెంకన్న, వివిధ గ్రామాల కాం గ్రెస్ కార్యకర్తలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త







పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు తిరుమల గంగాధర్‌గౌడ్, కౌన్సిలర్ తిరుమల వసంతగంగాధర్‌లు మా ట్లాడుతూ నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాం క్షను నెరవేర్చిన మహా తల్లి సోనియా గాంధీ యన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అధికారం చేపట్టిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో ఉచిత బస్సు పథకం ప్రవేశపెట్టిందని, అట్టి పథకాన్ని మహిళలచే పెద్ద ఎత్తున ప్రారంభిం చామన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మహిళలంతా బస్సులో ఉచితంగా ప్రయాణం చేయవచ్చని, ఈ అవకా శాన్ని సద్విని యోగం చేసుకోవాలని సూచిం చారు. ఎన్నికల ఇచ్చిన 6 గ్యారెంటీలలో 2గ్యా రెంటీలు నెరవేర్చారని, మిగిలిన గ్యారెంటీలను సైతం త్వరితగతిన ప్రవేశపెడుతారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### మండలంలో...

కోరుట్ల రూరల్ : మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. జువ్వాడి నర్సింగరావు, జువ్వాడి కృష్ణారావుల ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోనియాగాంధీ జన్మదిన కేక్‌కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

### రాయికల్‌లో...

రాయికల్ :
పట్టణంలోని గాంధీచౌక్ వద్ద కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ, మండలాధ్యక్షులు మ్యాకల రమేష్, రవీందర్‌రావులు మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన తెలంగాణ తల్లి సోనియాగాంధీయని, కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో ఉచిత బస్సు పథకం ప్రవేశపెట్టిందని, అట్టి పథకాన్ని మహిళలు రాష్ట్ర వ్యాప్తంగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుర్రం మహేం దర్‌గౌడ్, ఎద్దండి దివాకర్, కొయ్యాడి మహిపాల్, భూమారెడ్డి, షంశీర్, లక్ష్మీనారాయణ, ప్రభాకర్, రాజశేఖర్, షాకీర్, సాగర్, ఖలీల్, సతీష్, రాంకీ, సాయి, రాకేష్‌కుమార్, భూమయ్య, మహేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### హైదరాబాద్ గాంధీభవన్‌లో...

హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో నిర్వహించిన సోనియాగాంధీ జన్మదిన వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ కోరుట్ల సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పాల్గొని కేక్‌కట్ చేశారు. తల్లి సోనియాగాంధీ పుట్టిన రోజు పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మీ, చేయూత పథకాలను ప్రారంభిస్తున్నదని వీటిని ప్రజానీకం వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ జలపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు కాంగ్రెస్ పార్టీ పట్టం





కోరుట్ల, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పట్టం కడుతుందని కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు తిరుమల గంగాధర్‌గౌడ్ అన్నారు. పట్టణంలో బస్ డిపోలో బస్సులను అందంగా అలంకరించి స్వీట్లు పంపిణీ చేసి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన రెండు రోజుల్లోనే రెండు గ్యారెంటీలకు శ్రీకారం చుట్టిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేతల ప్రభుత్వ మని, ప్రభుత్వం కొలువుదీరిన రెండు రోజుల్లోనే సోనియమ్మ పుట్టిన సందర్భంగా రెండు గ్యారెంటీలైన మహాలక్ష్మీ పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం, చేయూత రాజీవ్ ఆరోగ్య శ్రీ వైద్య సాయం రూ. 10లక్షలు నేటి నుండి అమలు చేయడం హర్షనీ యమన్నారు. ప్రభు త్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్విని యోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ తిరుమల వసంత గంగాధర్, పేట భాస్కర్, సదుల వెంకటస్వామిలతో నాయకులు, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### రాయికల్‌లో...

రాయికల్ : పట్టణంలోని అంగడిబజార్‌లో కాంగ్రెస్ పార్టీ మహిళ విభాగం ఆధ్వర్యంలో మహాలక్ష్మీ బస్సు ఉచిత పథకం అమలు సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మ్యాకల అనురాధ మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాలుగా టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను నయవంచన చేసిందని, మహిళలకు కనీస ప్రాధాన్యత ఇవ్వలేదనిన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చిన రెండు రోజుల్లోనే ఆరు గ్యారెంటీలలో ఒకటైన మహిళకు ఉచిత బస్సు ప్రయాణ పథం మధ్యాహ్నం నుండి అమలు చేస్తున్నామని, మహిళలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన ఏ కార్డు అయిన తమ వెంట తీసుకొని తెలంగాణ వ్యాప్తంగా ఉచిత బస్సు ప్రయాణం చేయవచ్చన్నారు. ఈ పథకం బస్సులో ప్రయాణం చేసే నిరుపేద మహిళలకు చాలా ఉపయోగపడుతుందన్నారు. అనంతరం కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి సంబురాలు జరుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఎద్దండి సింధూజ, కటుకం సులోచన, షర్మిళ, కొయ్యాడి సానాజా, లావణ్య, నాయకులు, రమేష్, దివాకర్, మహిపాల్, భూమారెడ్డి, నర్సయ్య, షాకీర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## పాత్రికేయుడు ధర్మపురి మృతి పట్ల సంతాపం

రాయికల్, ప్రభాతవార్త



మండల కేంద్రానికి చెందిన సీనియర్ పాత్రికేయులు ముంజ ధర్మపురి ఇటీవల మృతి చెందారు. కాగా మండల గోపా శాఖ ఆధ్వర్యంలో సంతాప సభ నిర్వహించి, ఆయన మృతి పట్ల రెండు నిమిషాల మౌనం పాటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధర్మపురి మృతి పాత్రికేయ రంగానికి తీరని లోటన్నారు. అనంతరం ఆయన కుటుంబానికి రూ. 5వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు బత్తిని నిరంజన్‌గౌడ్, కార్యదర్శి పోతుగంటి సురేష్‌గౌడ్, కోశాధికారి గుగ్గిళ్ల రాముగౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు పొన్నం రమేష్‌గౌడ్, మోసారపు శ్రీధర్, రాజేందర్, సాగర్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీఅయ్యప్పస్వామి ఆలయ గోశాలకు 120గడ్డి కట్టలు అందజేత

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని శ్రీఅయ్యప్ప స్వామి దేవాలయంలో గోమాత లకు 120గడ్డి కట్టలను కథలా పూర్ మండలంలోని తాండ్రి యాల గ్రామానికి చెందిన గడీల లక్ష్మణ్ అందజేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీఅయ్యప్పస్వామి ఆలయంలో గోశాలకు తనవంతు సహకా రంగా గడ్డిని అందించానని, ఈ గడ్డిని అందించేదుకు 22వ వార్డు కౌన్సిలర్ మాడవేని నరేష్, బీజేపీ పట్టణ ఉపాధ్య క్షుడు బింగి వెంకటేష్‌లు ప్రోత్సాహించారన్నారు. అనంతరం ఆలయ పక్షాన ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చెన్నవేని అజయ్, శకుంతల మధు యాదవ్, నిఖిల్, ప్రసాద్ గంగాధర్‌రత తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగ సమాజాన్ని గుర్తించడం హర్షనీయం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రమాణ స్వీకారం వెంటనే దివ్యాంగ సమాజాన్ని గుర్తించడం అభినందనీయమని కోరుట్ల పట్టణ, మండల దివ్యాంగుల సంఘ నాయకులు అన్నారు. ఈ సందర్భంగా స్థానిక అంబేడ్కర్ చౌరస్తాలో కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ అనంతరం వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే ఇచ్చి మాట ప్రకారం రెండవ సంతకం దివ్యాంగురాలైన రజిని ఉద్యోగ నియామక ఫైల్‌పై సంతకం చేయడం హర్షనయమన్నారు. దివ్యాంగురాలుపై ప్రేమ చూపిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దివ్యాంగుల పక్షాన కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.కోరుట్ల పట్టణ, మండల దివ్యాంగుల సంఘ నాయకులు పాల్గొన్నారు.

## ఉచిత బస్సు ప్రారంభం

*డిండి, డిసెంబర్ 9, ప్రభాతవార్త*



కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టో లో ఇచ్చిన అరు గ్యారంటీ లలో ఒకటైనటువంటి మహాలక్ష్మి గ్యారంటీ లో భాగంగా మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణాన్ని డిండి బస్టాండ్‌లో కాంగ్రెస్ నాయకులతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం మహిళలకు ఉచిత టికెట్లను అందించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పొలం లక్ష్మణ్, ఉప సర్పంచ్ నూకం వెంకటేష్,పోల వెంకటేష్, యన్‌యస్‌యుఐ రాష్ట్ర కార్యదర్శి పున్న దినేష్, వార్డు సభ్యులు వావిళ్ళ సలయ్య, మూడవత్ కృష్ణ, వేణు, తిరుప తయ్య, అలేటి గెల్వయ్య, ఖయ్యుం,చంద్రయ్య, మహ్మద్ అలి, యాసిన్, జగన్, సాయి, పెళ్ళూరి మోష తదితరులు పాల్గొన్నారు.

## పాదయాత్రకు స్వాగతం పలికిన చైర్మన్

*చిట్యాల. డిసెంబర్ 09, ప్రభాతవార్త:*




కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సందర్భంగా మండలంలోని గుండ్రంపల్లి గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు చేపట్టిన పాదయాత్రకు మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన వెంకట్‌రెడ్డి స్వాగతం పలికారు. ఎమ్మెల్యేలుగా కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, వేముల వీరేశం ఎన్నికల్లో గెలుపొందిన సందర్భంగా గుండ్రాంపల్లి నుంచి చెరువుగట్టు వరకు పాదయాత్రను చేపట్టారు. గుడిపాటి లక్ష్మినారాయణ, జిట్టా చినస్వామి, జిట్టాచంద్రకాంత్, సల్లరాజు, రెముడాల యాదయ్య తదితరులు ఉన్నారు.

## ఎర్రజెండా కప్పి పూలమాల వేసి నివాళులర్పించిన బోళ్ళ నర్సింహ్మారెడ్డి



**కేతేపల్లి,డిసెంబర్ 09, ప్రభాతవార్త:** కేతేపల్లి మండలం కొప్పోలు గ్రామంలో సిపిఐఎం పార్టీ సీనియర్ నాయకుడు బచ్చలకూరి వెంకటయ్య 65 అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. ఈ సందర్భంగా అతని భౌతిక దేహానికి సిపిఐఎం పార్టీ నాయకులు ఎర్రజెండా కప్పి నివాళులర్పించడం జరిగింది. ఈసందర్భంగా సిపిఎం పార్టీ సీనియర్ మాజీ జెడ్పిటిసి బోళ్ళ నర్సింహ్మారెడ్డి మాట్లాడుతూ వెంకటయ్య తన జీవించి ఉన్నంతకాలం తాను పట్టినటువంటి ఎర్రజెండాన్ని వీడకుండా తన తుదిశ్వాస వరకు ఎర్రజెండా వెంట ఉండి సిపిఐఎం పార్టీ చేసే ప్రజాపోరాటాల్లో గంగిరెద్దు ఆడించే కళాకారునిగా మంచి గుర్తింపు తెచ్చుకొని ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొన్నటువంటి వ్యక్తి అని కొనియాడారు. ఆయన ఆశయాన్ని ముందుకు తీసుకుపోవడం కోసం ఆయన ఆశయ స్ఫూర్తితో గ్రామంలోని యువకులు పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటి సభ్యులు బొజ్జ చిన్న వెంకులు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చింతపల్లి లూర్ధు సిపిఎం పార్టీ సీనియర్‌నాయకులు లక్కపాక రాజు,వెంకటయ్య, కుమారుడు భాస్కర్, కర్ర బాలయ్య, శ్రీపతి వెంకన్న, అయ్యన్న పిట్టగుర్తు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## పలు గ్రామాలలో ఘనంగా సోనియా గాంధీ పుట్టిన రోజు వేడుకలు

*గుర్రంపోడ్, డిసెంబర్ 9, ప్రభాతవార్త:*

గుర్రంపోడ్ మండల కేంద్ర పరిధిలో మరియు కొప్పోలు, చేపూరు, నడికూడ, పాల్వాయి గ్రామాలలో సోనియా గాంధీ పుట్టిన రోజు వేడుకలను పలువురు నాయకులు ఘనంగా జరిపారు. పుట్టిన రోజు వేడుకల్లో భాగంగా పలువురు నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీకి మనం రుణం తీర్చుకునే రోజులు ఇప్పుడు వచ్చాయి. ఇప్పు మన తెలంగాణలో అధికారంలో ఉన్న ప్రభుత్వం ఎలక్షన్లకు ముందుగా చెప్పినవి హామీలు నెరవేర్చుతామని మరియు ప్రభుత్వం ద్వారా వచ్చిన పథకాలను లబ్దిదారులకు చేరేటట్లు చేస్తామని తెలిపారు. గత ప్రభుత్వం రైతులను మరియు ఉద్యోగస్తులను ఎంతో ఇబ్బంది పెట్టిందని తెలిపారు. గత ప్రభుత్వ పాలనలో ధనిక రాష్ట్రాన్ని కాస్త స్వలాభం కోసం ఇష్టానుసారంగా మితిమీరిన అప్పులు చేసి వేలకోట్ల రూపాయలను జనాలపైన భారం మోపారు. సోనియాగాంధీ ఆశీర్వాదంతో ఆరు గ్యారంటీల అమలు 100 రోజుల కాల వ్యవధిలో మన ప్రభుత్వం పూర్తి చేస్తుందని తెలియపరిచారు. ఈ



కార్యక్రమంలో జెడ్పిటిసి గాలి సరిత రవికుమార్, సయాద్ మియా, మదర్‌షా, గట్టుపల్లి నిర్మల మణిపాల్‌రెడ్డి, వెంకటాపురం అచ్చాలు, బైరెడ్డి సత్యనారాయణ బైరెడ్డి, విజయ్, మాచిన చిన్న వెంకట్‌రెడ్డి, గిరి,శ్రీను, దుర్గ ప్రసాద్, చింతల గిరిబాబు, వినోద్‌రెడ్డి, రాంబాబు, విష్ణు, కొండల్, మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

### మండల పార్టీ అధ్యక్షుడిపై వ్యతిరేకతతో బహిర్గమైన గ్రూప్‌లు

*మర్రిగూడ, డిసెంబర్ 9 ప్రభాతవార్త*

ఎఐసిసి అగ్ర నాయకురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలను శనివారం మండలంలోని పలు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. మర్రిగూడ మండల కేంద్రంలో పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీని తెలంగాణ మొత్తం రుణపడి ఉంటుందన్నారు. గత ప్రభుత్వం సోనియా గాంధీ తెలంగాణకు ఎంతో అభివృద్ధి పనులు చేస్తామన్న ఆశలను మాజీ సీఎం కెసిఆర్ నీరు గార్చారని, కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో భవిష్యత్ కార్యాచరణతో ప్రభుత్వ సంక్షేమ పథకాలతో అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందుతారని పలువురు కొనియాడారు. కాగా మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడిపై ఉన్న వ్యతిరేకతతో కాంగ్రెస్‌లో వర్గవిభేధాలు బహిర్గతమయ్యాయి. మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద రాజీవ్ గాంధీ విగ్రహానికి నాయకులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీని అడ్డం పెట్టడంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ పక్కకు పెట్టారు. అదే విధంగా మర్రిగూడ చౌరస్తాలో ఇందిరా గాంధీ విగ్రహం వద్ద కూడా సరైన సమన్వయం లేకపోవడంతో కార్యకర్తలు వాగ్వివాదానికి దిగారు. తదుపరి మండల కాంగ్రెస్ కార్యాలయం వద్ద ముందుగా కేక్ కట్ చేసి సోనియా గాంధీకి శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ కార్యకర్తలు స్వల్పపాటి బాహాబాహీకి దిగారు. ఏది ఏమైనప్పటికీ గత 10 సంవత్సరాల తరువాత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన అనంతరం పార్టీ కార్యకర్తలు ఏకతాటిపై నిలిచి ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

*త్రిపురారం,9డిసెంబర్,ప్రభాతవార్త:*



యూపిఏ మాజి చైర్‌పర్సన్, కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ జన్మదిన వేడుకల్లో శనివారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముడిమాళ్ల బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో స్థానిక పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పేద ప్రజలకు పండ్లు పంచిపెట్టడంతోపాటు పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం మాట్లాడిన పలువురు వక్తలు ఆమె నాయకత్వంలోని యుపిఏ హయాంలో రెండుసార్లు ప్రధానమంత్రి పదవిని చేపట్టే అవకాశం వచ్చినప్పటికీ తృణప్రాయంగా వదిలివేసిన ఆమె ప్రత్యేక తెలంగాణ ఏర్పాటులో ప్రముఖ పాత్ర పోషించారన్నారు. నిస్వార్థ రాజకీయాలకు నిలువుటెత్తు నిదర్శనం ఆమె రాజకీయ జీవితం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గౌరవ సలహాదారు అనుముల శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు అనుముల వెంకట్‌రెడ్డి ,కోటేష్ యాదవ్,సోమయ్య ఆలంపల్లి జానయ్య,బుసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మారయ్య, యస్‌కె హుస్సేన్, పిబి శ్రీనివాస్, బాలకృష్ణ, తదితరులు ఉన్నారు.

## ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

*డిండి,డిసెంబర్ 9, ప్రభాతవార్త*

డిండి మండల కేంద్రంలోని రాజీవ్‌గాంధీ చౌరస్తా వద్ద సోనియాగాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.అనంతరం సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పొలం లక్ష్మణ్,ఉప సర్పంచ్ వెంకటేష్, పోలా వెంకటేష్ గడ్డమీది సాయి, ఎన్‌ఎస్‌ఐ రాష్ట్ర కార్యదర్శి పున్న దినేష్ , వావిళ్ళసలయ్య, నరేష్,మూడావత్ కృష్ణ, వేణు ,తిరుప తయ్య, ఖయ్యూం, చంద్రయ్య, కానుగుల శ్రీను,ఏదుర్ల రామకృష్ణ, గోవర్ధన్, డీజే మల్లేష్ ,రహీం, ఉమర్ తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ దేవత సోనియాగాంధీ


*కట్టంగూర్, డిసెంబర్ 9, ప్రభాతవార్త*



తెలంగాణ పాలిట దేవత సోనియాగాంధీ అని మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్యగౌడ్, ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య,మాజీ జడ్పీటిసి,ఎంపిటిసి2 మాద యాదగిరి, మాజీ జడ్పీటిసి,పిసిసి డెలిగేట్ సుంకరబోయిన నర్సింహ,ఎంపిపి రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్‌లు పేర్కొన్నారు. శనివారం మండలకేంద్రంలోని పిఆర్ఆర్ ఫంక్షన్ హాల్‌లో సోనియాగాంధీ జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోనియాగాంధీ తన జన్మదినం సందర్భంగా తెలంగాణను ఇచ్చిందని, సోనియాకు తెలంగాణ ప్రజలు రుణపడిఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు పాలడుగు హరికృష్ణ, కట్టంగూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెరుకు యాదగిరి, స్థానిక సర్పంచి చెనగోని సతీష్,మిట్టపల్లి శివశంకర్, కొంపెల్లి యాదయ్యగౌడ్, ముక్కాముల శేఖర్, గట్టిగొర్ల సత్తయ్య,గడసు సుధీర్‌రెడ్డి, రెడ్డిపల్లి వీరస్వామి,గూనల లింగయ్య, పిన్నపురెడ్డి మధురెడ్డి,గోశిక అంజన్‌కుమార్, గుండు పరమేష్,బొడ్డుపల్లి సైదులు, బుచ్చాల వెంకన్న, ఐతగోని సైదులు పాల్గొన్నారు.

## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

*కేతేపల్లి,డిసెంబర్ 09, ప్రభాతవార్త:*



కేతేపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ హాస్పిటల్ సోనియా గాంధీ జన్మదినం వేడుకలు ఘనంగా జరిగాయి. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సతీమణి వేముల పుష్ప శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ప్రభుత్వ హాస్టల్‌లో విద్యార్థుల నడుమ కేక్ కట్ చేశారు.

## ఘనంగా సోనియాగాంధీ పుట్టినరోజు వేడుకలు


*నకిరేకల్, డిసెంబర్ 9, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియాగాంధీ పుట్టినరోజు సందర్భంగా నకిరేకల్ పట్టణంలో తెలంగాణ ఉద్యమకారుల ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా తెలంగాణ ఉద్యమ నాయకులు యానాల లింగారెడ్డి మాట్లాడుతూ కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో ఈరోజు కాంగ్రెస్ గవర్నమెంట్ తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి వారికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలలో ప్రతి ఉద్యమకారునికి 250 గజాల ఇంటి స్థలాన్ని ఇస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. దీనితోపాటు పతి తెలంగాణ ఉద్యమకారునికి గౌరవ వేతనం ఇచ్చి తెలంగాణ స్వాతంత్ర సమరయోధులుగా గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు ఎండీ.అబ్దుల్లా, నార్కట్ పల్లి రమేష్ ,కదిరే వీరేందర్, మూడు దొడ్ల శీను, కోమలి శ్రీధర్, మాదాసు నాగరాజు, బాధిని సత్తయ్య, ఒంటిపాక సైదులు, రాపోలు శీను,రాంబాబు, మోహన్, శివ, కనకయ్య, చింతపల్లి రాజు, నారగోని సత్యం, పాల్వాయి వీరస్వామి, సిద్దోజు ఉపేంద్ర చారి, తదితర ఉద్యమకారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వీరేశాన్ని అభినందించిన ఎంపిపి దంపతులు

*నకిరేకల్, డిసెంబర్ 9, ప్రభాతవార్త*



నకిరేకల్ శాసనసభ్యునిగా ప్రమాణస్వీకారం అనంతరం అసెంబ్లీ ప్రాంగణంలో నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశాన్ని నకిరేకల్ ఎంపిపి బచ్చుపల్లి శ్రీదేవిగంగాధర్‌రావు దంపతులు కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి చామల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## నకిరేకల్‌లో ఎమ్మెల్యే వీరేశానికి ఘనస్వాగతం

*నకిరేకల్, డిసెంబర్ 9,ప్రభాతవార్త*



నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించే బస్సు ప్రయాణ కార్యక్రమాన్ని నార్కెట్‌పల్లి బస్‌స్టేషన్ ఆవరణలో వివిధ హోదాలో ఉన్న నాయకులతో కలిసి ప్రారంభించిన బస్‌కు నకిరేకల్ పట్టణ కేంద్రంలో ఘనస్వాగతం పలికారు స్థానిక కాంగ్రెస్‌పార్టీ నాయకులు. ఈసందర్భంగా పెద్ద ఎత్తున పార్టీ నాయకులు, మహిళలు, వివిధ హోదాలలో ఉన్నవారు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి చామల శ్రీనివాస్, ప్రజా గాయిని వేముల పుష్పక్క, వివిధ హోదాలో ఉన్నముఖ్య నాయకులు, నాయకులు,యువ నాయకులు, వివిధ హోదాలో ఉన్న మహిళా,నాయకురాళ్లు, మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

*మునగాల, డిసెంబర్ 9 ప్రభాతవార్త*

ఏఐసిసి మాజీ అధ్యక్షురాలు, కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు సోనియాగాంధీ జన్మదిన వేడుకలను శనివారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొప్పుల జైపాల్‌రెడ్డి కేక్ కట్ చేసి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని, అందరికీ న్యాయం జరుగుతుందన్నారు. తెలంగాణ ప్రజల 60 ఏళ్ల కల నెరవేర్చిన సోనియా గాంధీకి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పనస విజయ్‌కుమార్, నాయకులు శ్రీనివాస్‌గౌడ్, చింతకాయల నాగరాజు, లక్ష్మయ్య, శ్రీనివాస్, రాము, శర్మ, సుధాకర్, పూర్ణచందర్‌రావు, సతీష్, బాబా, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

*చౌటుప్పల్, డిసెంబర్ 9 ప్రభాతవార్త*



ఏఐసిసి మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ జన్మదిన వేడుకలను చౌటుప్పల్‌లోని రాజీవ్ స్మారక భవన్‌లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలను నిర్వహించారు. మిఠాయిలు పంపిణీ చేశారు. ఆమె చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి చిలు కూరి ప్రభాకర్‌రెడ్డి, బ్లాక్, మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, బోయ దేవేందర్, సుర్వి నర్సింహాగౌడ్, సీనియర్ నాయ కులు పబ్బు రాజుగౌడ్, బాలు మహేంద్ర, ఉబ్బు వెంకటయ్య, బొబ్బిళ్ల మురళి, మొగుదాల రమేష్‌గౌడ్, కౌన్సిలర్ కొయ్యడ సైదులుగౌడ్, కాసర్ల మంజుల శ్రీనివాస్‌రెడ్డి, సందగళ్ల విజయ సతీష్‌గౌడ్, కాంశెట్టి శైలజ భాస్కర్ గుప్తా, చెన్నగోని అంజయ్యగౌడ్, కుక్కల నర్సింహ, పల్లం సత్యంతో పాటు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా సోనియా గాంధీ జయంతి వేడుకలు

*నూతనకల్, డిసెంబర్ 9, ప్రభాతవార్త:*

కాంగ్రెస్ పార్టీ జాతీయ సీనియర్ నాయకురాలు తెలంగాణ తల్లి సోనియమ్మ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ పార్టీ మండల అధ్యక్షులు నాగం సుధాకర్‌రెడ్డి కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లెం కృష్ణారెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షురాలు మహేశ్వరం, చంద్రకళ, వెంకన్న, స్థానిక సర్పంచ్ తీగల కరుణశ్రీ గిరిధర్‌రెడ్డి, ఎంపీటీసీ పన్నాల రమమల్లారెడ్డి, సర్దార్ నాయక్, జాకీర్, నాయకులు బొద్దు పెల్లి అంజయ్య, తొలకలూరి సైదులు, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మండలంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

*పెద్దఅడిశర్లపల్లి,డిసెంబర్09,ప్రభాతవార్త:*



తెలంగాణ ఇచ్చిన దేవత సోనియాగాంధీ జన్మదిన వేడుకలను మండలంలోని అంగడిపేట ఎక్స్-రోడ్డు వద్ద కాంగ్రెస్ పార్టీ కార్యలయంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వీరబోయిన ఎల్లయ్యయాదవ్ అధ్వర్యంలో శనివారం నాడు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం రేవంత్‌రెడ్డి సారధ్యంలో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు,కాంగ్రెస్ పార్టీ ఎన్నికల వేళ ఇచ్చిన హామిలైన 6 గ్యారెంటీల్లో రెండు గ్యారెంటీలను ప్రభుత్వం కొలువుదీరిన రెండు రోజుల్లోనే అమలుకు శ్రీకారం చుట్టినట్లు ఆయన వెల్లడించారు,ఇందిరమ్మ రాజ్యస్థాపనకు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టిన ప్రజలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు,అన్ని గ్రామల పెద్దలు,ప్రజాప్రతినిధులు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

*చిట్యాల, డిసెంబర్ 09, ప్రభాతవార్త:*



సోనియా గాంధీ 78వ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. స్థానిక కనకదుర్గా దేవాలయ సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో కేక్‌కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన వెంకట్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జడలచిన్నమల్లయ్య,పార్టీ ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు,పార్టీ మండల అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ, చేపూరి యాదయ్య, కాటం వెంకటేశం, ఎద్దులపూరి కృష్ణ, ఏనుగు అంజిరెడ్డి, బట్టు ఐలేష్, రేముడాల లింగస్వామి, కోమటిరెడ్డి రామిరెడ్డి, చేపూరి మారయ్య, జిట్టా చంద్రకాంత్, ఎస్‌కె ఇబ్రహీం, సాగర్ గోవర్ధన్, ఎల్ల మల్లేష్, చెరుకుపల్లి శ్రీశైలం, బొబ్బలి రామ్‌రెడ్డి, జంపాల వెంకన్న, రెముడాల మధు, ఎల్ల పాల శివ, జిట్ట రామస్వామి, జిట్టా బిక్షం, గంగాపురం, గణేష్, ఎండి ముబీన్, తాందూరు చంద్రం, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, తదితరులు ఉన్నారు.

## ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

*నాగార్జునసాగర్,డిసెంబర్ 09, ప్రభాతవార్త:*



నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని పైలాన్ కాలనీలో పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకురాలు, తెలంగాణ ఇచ్చిన దేవత సోనియా గాంధీ 78వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి, కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ ఓబిసి సెల్ అధ్యక్షులు జంగయ్య, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మేరావత్ నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేణు, హబీబ్, మసీదు,రాము, వేముల శ్రీకాంత్, గోవిందు, హనుమంతు, చంద్రకాంత్, సలీమ్, విజయకాంత్, బత్తుల రాజు, పున్న వెంకటేష్, ఆనంద్‌పాల్, నారాయణ, నాగరాజు, ఈర్ల రామకృష్ణ, ఆదాస్ విక్రం, స్వామి, శాంతి కుమార్, కృష్ణ,ఒర్సు నరసింహారావు, బత్తుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## చౌటుప్పల్‌లో మహాలక్ష్మీ పథకం ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ రాజు

**చౌటుప్పల్, డిసెంబర్ 9 ప్రభాతవార్త**

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాల్లో భాగంగా శనివారం రెండు గ్యారంటీ పథకాలు అమలు చేసి ప్రజలకు ప్రజా రంజక పాలన అందించే దిశగా సిఎం రేవంత్‌రెడ్డి ముందుకు సాగుతున్నారని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. చౌటుప్పల్ ఆర్టీసి బస్టాండ్‌లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ఆయన ప్రారంభించారు. మహిళలకు మిఠాయిలు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏఐసిసి మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన వాగ్దానాల్లో భాగంగా ఉచిత బస్సు ప్రయాణం పథకంను అమలు చేయడం జరిగిందన్నారు. వేడుకలను చౌటుప్పల్‌లోని రాజీవ్ స్మారక భవన్‌లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలను నిర్వహించారు. మిఠాయిలు పంపిణీ చేశారు. ఆమె చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్, మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, బోయ దేవేందర్, సుర్వి నర్సింహగౌడ్, సీనియర్ నాయకులు ఉబ్బు వెంకటయ్య, బొబ్బిళ్ల మురళి, మొగుదాల రమేష్‌గౌడ్, కౌన్సిలర్ కొయ్యడ సైదులుగౌడ్, కాసర్ల మంజుల శ్రీనివాస్‌రెడ్డి, సందగళ్ల విజయ సతీష్‌గౌడ్, కాంశెట్టి శైలజ భాస్కర్‌గుప్తా,



చెన్నగోని అంజయ్యగౌడ్, కుక్కల నర్సింహ, ఎండి.ఖయ్యూం, గుడు మల్లయ్యగౌడ్, మల్కాపురం నర్సింహ, పాలడుగు వెంకటేశం, కేతరాజు అచ్చయ్య, బత్తుల శ్రీహరి, రావుల స్వామి, బండమీది వెంకటేశం, ఎర్రగోని లింగస్వామి, శ్రీనివాస్, దొనకొండ కృష్ణ, పల్లం సత్యంతో పాటు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

**బీబీనగర్, డిసెంబర్ 9 ప్రభాతవార్త**



ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో భువనగిరి ఎమ్మెల్యేగా గెలుపొందిన కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి శనివారం ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా హైద్రాబాద్‌లో అతని నివాసంలో శనివారం బీబీనగర్‌కు చెందిన కాంగ్రెస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి గోళి నరేందర్‌రెడ్డి, టంటం లక్ష్మయ్య, ఎర్రం మనోహర్‌గుప్తా, పంజాల సత్తయ్య, పంజాల వెంకటేశం, టంటం జహాంగీర్, పంజాల వెంకటేశం, కాసుల ఆంజనేయులు, గోళి నర్సింహారెడ్డి, సోమ ముత్యాలు, శ్రీనివాస్‌గౌడ్, శ్రీకాంత్, సాయి, వేణు, సదానందం, వినోద్, శ్రీకాంత్, రాజు, కొత్తపల్లి సందీప్, శివ వికాస్, కాంగ్రెస్ నాయకులు తదితరులున్నారు.

## తెలంగాణ ప్రజల అకాంక్షను నేరవేర్చిన తల్లి సోనియా గాంధీ

**హాలియా, ప్రభాతవార్త, డిసెంబర్ 09:**



60 ఏళ్ల తెలంగాణ ప్రజల అకాంక్షను నేరవేర్చిన తెలంగాణ తల్లి సోనియాగాంధీ అని అనుముల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకట్‌రెడ్డి అన్నారు. శనివారం హాలియాలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలను అనుముల మండల కాంగ్రెస్ అద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కేక్‌ను కట్ చేసి సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ 125 ఏళ్ల చరిత్ర గల కాంగ్రెస్ ఖపర్టీకి అతి ఎక్కువ కాలం అధ్యక్షురాలిగా వ్యవహరించిన వారిలో సోనియా గాంధీ చరిత్ర సృష్టించారని , రెండు సార్లు ప్రధాన మంత్రిగా అవకాశం వచ్చినా కూడా సోనియా గాంధీ ప్రధాన మంత్రి పదవి చేపట్టకుండా తృణప్రాయంగా వదిలేసినటువంటి మహనీయురాలని కొనియాడారు. అనంతరం హాలియా బస్టాండ్‌లో తెలంగాణ రాష్ట్ర అర్‌టీసీ బస్సులో మహిళలకరు ఫ్రీ కార్యక్రమాన్ని రిబ్బనుకు కట్ చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కాకునూరి నారాయణగౌడ్, మలిగిరెడ్డి లింగారెడ్డి, వెంపటి శ్రఊఈనివాస్; రావుల రాంబాబు, గౌని రాజారమేష్ యాదవ్, మజహార్ మొయినుద్దీన్, జూపల్లి శ్రీనివాస్, తక్కెళ్లపల్లి సైదులు, నకిరేకంటి సైదులు, నెర్మటి వెంకట్‌రెడ్డి, పాంపాటి శ్రీనివాస్, నామని సుధాకర్, చిన్న నారాయణ, కూన్‌రెడ్డి కృష్ణారెడ్డి, చెరుపల్లి ముత్యాలు, సాజిద్, విజయ్, యడవల్లి రంజిత్, మల్లారెడ్డి, నర్సింహ, చల్లా మట్టారెడ్డి, వెంకన్న, ఎక్కలూరి వెంకట్‌రెడ్డి, సైదులు, అజ్జు, సోమయ్య, రాంబాబు, అన్వర్, నర్సింహ, రావుల వెంకటేశ్వర్లు, పల్‌రెడ్డి సత్యనారాయణరెడ్డి, గార్లపాటి గోవర్దన్, షకీల్, వాసులు, కోటయ్య, ఏసురాజు, కిషోర్, నరేందర్, అనంద్; కృష్ణ గిరి, మహేష్, మధు, అనిల్, వెంకటేశ్వర్లు, రవి, సలీం తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులపై కేసులు ఎత్తివేయడం పట్ల హర్షం

**గరిడేపల్లి,డిసెంబర్ 9 ప్రభాతవార్త**



తెలంగాణ ఉద్యమ కాలంలో ఉద్యమకారులపై పెట్టిన కేసులను ఎత్తి వేస్తున్నట్లు ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం పట్ల మలిదశ ఉద్యమకారుడు, మండల స్టూడెంట్ కన్వీనర్ మచ్చహుస్సేన్ హర్షం వ్యక్తం చేశారు. శనివారం గరి డేపల్లిలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతు ఉద్యమం సమయంలో ఉద్యమకారులపై అనేక కేసులు నమోదయ్యాయని అట్టి కేసులను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే కేసుల ఎత్తివేతకు నిర్ణయం తీ సుకోవడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. 2009నుంచి 2014 వరకు మండలంలో మలిదశ ఉద్యమకా రులపై అనేక కేసులు నమోదయిన విషయం అందరికి తెలిసిందేనన్నారు. అధికారం చేపట్టిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీసుకున్న నిర్ణయానికి వారు ధన్యవాదాలు తెలిపారు. సమావేశంలో మేకపోతుల నర్స య్యగౌడ్, పెండెం ధనయ్యగౌడ్, రావుల సాయిగోపి, బచ్చలకూరి నాగరాజు, మచ్చ హుస్సేన్, పిడమర్తి అంజి, రాం సైదులు, రాతికింది వీరస్వామి, అంజయ్యగౌడ్, గోపాల్‌దాస్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల హామీలను అమలు చేస్తున్న కాంగ్రెస్ సర్కార్ : మున్సిపల్ చైర్మన్ రాజు

**చౌటుప్పల్, డిసెంబర్ 9 ప్రభాతవార్త**

గత సాధారణ అసెంబ్లీ ఎన్నికల్లో రాజగోపాల్‌రెడ్డి గెలుపుతో మరింత అభివృద్ది చెందుతుందని ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు స్థానిక మున్సిపల్ పరిధిలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు రత్నానగర్‌లోని బుడిగ జంగాల కాలనీల్లో శనివారం అండర్‌గ్రౌండ్ డ్రైనేజి కాలువ నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చౌటుప్పల్ మున్సిపాలిటీలో పెండింగ్‌లో ఉన్న పనులను త్వరిత గతిన చేపట్టి మరింత అదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ కాంశెట్టి శైలజ భాస్కర్‌గుప్తా, కొయ్యడ సైదులుగౌడ్, సందగళ్ల




సతీష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుర్వి నర్సింహగౌడ్, సీనియర్ నాయకులు బొబ్బిళ్ల మురళి, జొర్రీగల జా_నేశ్వర్, వర్కాల వెంకటేశంగౌడ్, కాలనీ వాసులు తూర్పాటి శంకర్, నర్సింహ, పస్తం రాంబాబు, యాదయ్య, గోపాల్ తదితరులున్నారు.

## మానవత్వం చాటుకున్న అక్కంపల్లి సర్పంచ్ :కల్లూరి శ్రీనివాస్‌రెడ్డి

**-50వేయిల ఆర్థిక సహయం అందజేత**

**పెద్దఅడిశర్లపల్లి,డిసెంబర్09,ప్రభాతవార్త:**



మానవత్వం చాటుకున్న అక్కంపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ కల్లూరి శ్రీనివాస్‌రెడ్డి, ఇటీవల ప్రమాదంలో మరణించిన పిఏపల్లి మండలం అక్కంపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుల మద్దిమడుగు అంజయ్య కుటుంబ పరిస్థితి,ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతు ఒటే సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి శనివారం నాడు 50వేయిల రూపాయల ఆర్థిక సహయం వారి కుటుంబ సభ్యులకు అందజేశారు, ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్,వార్డ్‌నెంబర్లు,గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## గడ్డిపల్లి కెవికెలో ప్రధాని ప్రత్యక్ష వీక్షణ కార్యక్రమం

**గరిడేపల్లి,డిసెంబర్ 9 ప్రభాతవార్త**

గరిడేపల్లి మండలం గడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రంలో వికసిత్ భారత్ సంకల్ప్ యాత్రలో భాగంగా ప్రజలతో ప్రధానమంత్రి మోది ప్రత్యక్ష వీక్షణ కార్యక్రమంలో శనివారం రైతులు పాల్గొన్నారు. ఈసందర్భంగా కెవికె సీనియర్ శాస్త్రవేత్త డి.నరేష్ మాట్లాడుతు గిరిజనులు,ఆదివాసీల జీవనప్రమాణాలను మెరుగుపర్చేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ప్రణాళికలు, చర్యలను వివరించేందుకు వికసిత్ భారత్ సంకల్ప్ యాత్రను రూపొందించినట్లు తెలిపారు. ఈయాత్రలో సంక్షేమ కార్యక్రమాలన్నీ ప్రజలకు,రైతులకు వివరిస్తున్నట్లు తెలిపారు. దీనిని నవంబర్ 15వ తేదిన ఆదివాసీ గౌరవ్ దివస్ సందర్భంగా సందర్భంగా ఏర్పాటు చేశారు. ఈయాత్ర దేశంలోని 24 రా ష్ట్రాల్లోని 68 జిల్లాలతో పాటు కే oద్రపాలిత ప్రాంతాల్లో సాగుతుందన్నారు. దేశ వ్యాప్తంగా 8500 గ్రామపంచాయతీల్లో ఈకార్య క్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.గత పదిసంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా సంక్షేమాలను గ్రామస్థాయిలో వివరిస్తారని తెలిపారు. ఈ ప్రత్యక్ష వీక్షణ కార్యక్రమంలో కెవికె శాస్త్రవేతలు సిహెచ్ నరేష్, ఎన్. సుగంధి, కంప్యూటర్ ప్రోగ్రామర్ నరేష్, కెవికె సిబ్బంది ఉపేందర్, సైదులు, రాంరెడ్డి, గ్రామీణ కృషి అనుభవ కా ర్యక్రమం పొందుతున్న మల్లారెడ్డి యూనివర్సిటీ, బిఎస్సీ వ్యవ సాయ డిగ్రి విద్యా ర్థులు, రైతులు పాల్గొన్నారు.





## పిఆర్‌టియు తెలంగాణ మండల కమిటి ఏకగ్రీవం

**– అధ్యక్షులుగా గొడ్డటి నరసింహ ఎన్నిక**

*మునుగోడు డిసెంబర్ 9 ప్రభాతవార్త*



పిఆర్‌టియు తెలంగాణ యూనియన్ మునుగోడు మండల కమిటి ఎన్నికల సమావేశం శుక్రవారం ఎన్నికల అధికారులు బాదం భిక్షపతి, చేనగోని యాదయ్య గౌడ్ ఆధ్వర్యంలో నల్లగొండలోని రాఘవేంద్ర డిగ్రీ కళాశాలలో నిర్వహించారు. ఈ సమావేశంలో మునుగోడు మండల కమిటి అధ్యక్షులుగా గొడ్డటి నరసింహ,ప్రధాన కార్యదర్శిగా మిరాల్యల మురళితోపాటు గౌరవ అధ్యక్షులు కల్లూరు స్వామి,వర్కింగ్ ప్రెసిడెంట్ కాసాని కాశీరాం,ఆర్థిక కార్యదర్శి గడ్డం వెంకటయ్య,ఉపాధ్యక్షులు పట్టేటి సైదులు,మహిళ కార్యదర్శులు జొర్రీగల ధనలక్ష్మి,ఐతరాజు రేణుక,బొప్పని నర్సింహ,నాంపల్లి విద్యాసాగర్,బోయపల్లి రవీందర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు గొడ్డటి నరసింహ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం,సంఘం బలోపేతం కోసం నిరంతరం కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమానికి పీఆర్‌టియు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారెడ్డి అంజిరెడ్డి హాజరయ్యారు.

## జైవీర్‌కు పలువురు శుభాకాంక్షలు

*హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 09:*



నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా కుందూరు జైవీర్‌రెడ్డి శనివారం పదవి ప్రమాణస్వీకారం చేశారు. ఈసందర్భంగా నాగార్జునసాగర్ నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు వారి నివాసానికి వెళ్లి పుష్పగుచ్ఛాలను అందజేసి శుభాకాంక్షలను తెలిపారు. అనంతరం కుందూరు జైవీర్‌రెడ్డిని శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో పొదిల కృష్ణ, గడ్డం రమణయ్య, పిల్లి అంజనేయులు, వెంకటయ్య, రమణారెడ్డి, వినయ్‌రెడ్డి, సాగర్‌రెడ్డి, జెజె సైదయ్య, బిక్షంరెడ్డి, హన్మంతరెడ్డి, వినయ్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**–రోగులకు పండ్లు పంపిణీ..పలు సేవా కార్యక్రమాలు**

**–వేణుగోపాల్‌రెడ్డి అధ్వర్యంలో వేడుకలు..**

**మిర్యాలగూడ, డిసెంబర్ 9 ప్రభాతవార్త:** ఎఐసిసి మాజీ అధ్యక్షురాలు, కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, తెలంగాణ తల్లి సోనియాగాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు శనివారం ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో రాజీవ్‌భవన్‌లో పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్‌రెడ్డి అధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించిన అనంతరం కేక్‌కట్ నాయకులు, కార్యకర్తలకు పంచారు. అదే విధంగా పట్టణంలోని సీతారాంపురం కాలనీలో కౌన్సిలర్ అనిత అధ్వర్యంలో కేక్‌కట్ పంచారు.



ఇందిరమ్మకాలనీలో కేక్‌కట్ చేసి సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీకి నష్టం జరుగుతుందని తెలిసి ప్రత్యేక తెలంగాణ హామీని నెరవేర్చి మాట నిలబెట్టుకున్న వీరవనిత సోనియా అన్నారు. అదే విధంగా ప్రభుత్వ ఏరియా అసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పగిడి రామలింగయ్యయాదవ్, డిసిసి కార్యదర్శి చిలుకూరి బాలు, కౌన్సిలర్లు దేశిడి శేఖర్‌రెడ్డి, రామకృష్ణ, లావూరి రవినాయక్, జిల్లా ఎంపిటిసిల సంఘం ప్రధానకార్యదర్శి బెజ్జం సాయి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, పొదిల శ్రీనివాస్, తమ్మడబోయిన అర్జున్, నియోజకవర్గ అధ్యక్షులు ఎండి అజారుద్దీన్, మండల పార్టీ అధ్యక్షులు కాకునూరి బసవయ్యగౌడ్, దుర్గారెడ్డి, ముండ్లగిరి కాంతయ్య, ఉబ్బపల్లి కాశయ్య, పొదిల వెంకన్నయాదవ్, నారాయణ, చాంద్‌పాషా, కోడిరెక్క ఇంద్రకుమార్, గోదాల జానకిరాంరెడ్డి, అంబటి వెంకటకృష్ణ, శరత్, ఇంజమూరి లలిత, కళమ్మ తదితరులు పాల్గొన్నారు.

# గరిడేపల్లిలో ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

*గరిడేపల్లి, డిసెంబర్ 9 ప్రభాతవార్త*

మండల కేంద్రమైన గరిడేపల్లితో పాటు మండలం లోని పలు గ్రామాల్లో కాంగ్రెస్‌పార్టీ అధినేత్రి సోనియాగాంధీ జన్మదిన వేడుకలను శనివారం మండల కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన గరిడేపల్లిలో మండల పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్‌రెడ్డి, ఎంపిపి పెండెం సుజాత శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు సోనియా గాంధీ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావటం శుభసూచక మన్నారు. పేదప్రజలను ఆదుకునే లక్ష్యంతో రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన కొనసాగుతుందని తెలిపారు. హుజుర్‌నగర్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి విజయం సాధించడం పౌరసరఫరాల, ఇరిగేషన్ శాఖా మంత్రిగా నియమించడం మన ప్రాంత ప్రజలకు ఎంతో అదృష్టమన్నారు.ఈసందర్భంగా మంత్రి పదవిని పొందిన ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుభాకాంక్షలు తెలిపారు. సోనియాగాంధీ పుట్టినరోజు సందర్భంగా స్వీట్లు, పండ్లు పంపిణి చేశారు.కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్‌రెడ్డి,





ఎంపిపి పెండెం సుజాత, మాజి జడ్‌పిటిసి పెండెం శ్రీనివాస్‌గౌడ్, నాయకులు బండా నర్సిరెడ్డితో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**కీతవారిగూడెంలో....**

మండలంలోని కీతవారిగూడెంలో సోనియాగాంధీ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోనియాగాంధీ నాయకత్వంలో పార్టీ ఆశయాల సాధనకోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కాంగ్రెస్‌పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్‌కె చాంద్‌మియా అన్నారు. ఈసందర్భంగా కేక్ కట్ చేశారు. అనంతరం స్వీట్లు, పండ్లు పంపిణి చేశారు. కార్యక్రమంలో కీత సోమయ్య, బాల్దూరి అంజయ్య, కృష్ణమూర్తి,నాగూల్‌మీరా, పెండెం వీరస్వామి, నర్సింగ్ వెంకటేశ్వర్లు,గుండు వెంకన్నతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**పొనుగోడు......రాయినిగూడెంలో.....**

మండలంలోని పొనుగోడు, రాయినిగూడెం గ్రామంలో సోనియాగాంధీ పుట్టినరోజు వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణి చేశారు. కార్యక్రమంలో కటకం రమేష్, కటకం లక్ష్మినారాయణ, రాయినిగూడెంలో మండల కాంగ్రెస్‌పార్టీ వర్కింగ్ ప్రెసెడెంట్ గుండు రామాంజితో పాటు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ జెండా పట్టి కష్టపడ్డందుకు మంత్రి కోమటిరెడ్డి అఖండ మెజార్టీ

**నమ్ముకున్న ప్రజలందరికీ న్యాయం చేద్దాం**

**పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుమ్ముల మోహన్‌రెడ్డి, జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య**

**మంత్రి కోమటిరెడ్డి నివాసంలో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు**

*నల్లగొండ అర్బన్, డిసెంబర్ 09,ప్రభాతవార్త:*

కాంగ్రెస్ పార్టీ జెండా పట్టి కష్టపడ్డందుకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించుకున్నట్లు నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుమ్ముల మోహన్‌రెడ్డి, జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్యలు అన్నారు. శనివారం నల్లగొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి నివాసంలో ఇండియా కూటమి చైర్‌పర్సన్, కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. కౌన్సిలర్లు, ఎంపిపి, జెడ్పిటిసి, ఎంపిటిసి, సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు,పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్‌కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఇచ్చిన మెజార్టీ ప్రకారం అందరం ఐక్యతతో ముందుకు సాగి నమ్ముకున్న ప్రజలందరికీ న్యాయం చేద్దామని పిలుపునిచ్చారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సహకారంతో నల్లగొండను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకుందామన్నారు. గతంలో కాంగ్రెస్ జెండా పడితే నవ్విన సందర్భాలు కూడా ఉన్నాయని జెండా పట్టి కష్టపడ్డందుకు తగిన ఫలితం దక్కిందన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తన మంత్రిపదవిని సైతం త్యాగం చేశాడనిఅన్నారు. గతంలో ఆయన చేసిన త్యాగం, పేద ప్రజల కోసం చేసిన సహాయ సహకారాలు, కాంగ్రెస్ పార్టీ శ్రేణుల కృషి ఫలితంగా ఎన్నికల్లో కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందాడని అన్నారు. ఈకార్యక్రమంలో నల్లగొండ ఎంపిపి మనిమద్ది సుమన్, నల్లగొండ మునిసిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్,తిప్పర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జూకూరి రమేష్, కౌన్సిలర్లుకరుణాకర్‌రెడ్డి, బొజ్జశంకర్, గడిగ శ్రీనివాస్ హిమబిందు, ఖయ్యూం బేగ్, ఇబ్రహీం, జూలకంటి శ్రీనివాస్,కత్తుల కోటి, సట్టు శంకర్,




జూలకంటి శ్రీనివాస్, కంచి మధు, సుధన్, దేవుని వెంకన్న, పున్న పవన్‌కుమార్, అల్లి సుభాష్ యాదవ్, నల్లగొండ అశోక్, ఇంతియాజ్ హుస్సేన్, ఏంఎ ఖయ్యూం,బాబా,పిల్లి రమేష్ యాదవ్, అఫ్జల్ ఖాన్, గోలి రవి, పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నాంపల్లి బాగ్య, ఎగ్గడి సుజాత, బొడ్డుపల్లి జానకి,నంద్యాల వీరబ్రహ్మానంద రెడ్డి, పొట్టబత్తుల సత్యనారాయణ, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి నాగరాజు, మామిడి కార్తీక్,గురిజవెంకన్న, పాదం అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీరాజ్ మంత్రి సీతక్కను కలిసిన ఎంపిఓల సంఘం

*కట్టంగూర్, డిసెంబర్ 9, ప్రభాతవార్త*

తెలంగాణ పంచాయతీ రాజ్ శాఖ మంత్రిగా ఎంపికైన సీతక్కను శనివారం హైదరాబాద్‌లో ఎంపిఓల రాష్ట్ర సంఘం పక్షాన కార్యవర్గ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈమేరకు తొలుత తెలంగాణ మండల పంచాయతీ అధికారుల రాష్ట్ర కార్యవర్గ సమావేశం హైదరాబాద్ హయత్‌గర్ మండల పరిషత్ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు శేష అధ్యక్షతన నిర్వహించారు. ఈసమావేశంలో మొదటగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికైన రేవంత్‌రెడ్డిగారికి,పంచాయతీరాజ్ శాఖమంత్రిగా ఎంపికైన శ్రీమతి సీతక్కగారికి శుభాకాంక్షలు తెలుపుతూ, రాష్ట్ర అభివృద్ధి పనులలో పూర్తి సహాయ, సహకారాలు అందిస్తామన్నారు.ఎంపిఓల ప్రధాన సమస్యలైన వెహికల్ అలవెన్స్, పదోన్నతులు, స్టాఫ్ అసిస్టెన్స్,ఇతర అంశాలపై చర్చించారు. ఈ అంశాలపై వీలైనంత తొందర్లో గౌరవ ముఖ్య మంత్రి, పంచాయతీ రాజ్ శాఖ మంత్రిగార్ల దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించుకొనుటకు నిర్ణయించారు. దురదృష్టవశత్తు ఎవరైనా ఎంపీవో మిత్రులు చనిపోతే వారి కుటుంబానికి మానవతాదృక్పతంతో చిరు సహాయంగా రూ.51,000/- ఎంపీవో మిత్రులందరి సహకారం ఇవ్వడానికి నిర్ణయించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహ్మద్ అథర్ పర్వేజ్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రఘుపతిరెడ్డి, రాష్ట్ర నాయకులు శ్రీపతి బాబురావు, పాక శ్రీనివాస్, సురేష్, రవిబాబు, రత్నాకర్ రావు, మాజీద్, మహేష్, దిలీప్, జగన్మోహన్, కరీం,తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణిలో ఐఎన్‌టియుసిని గెలిపించాలి

## సింగరేణి ఎన్నికల మేనిఫెస్టో విడుదల మంత్రి శ్రీధర్‌బాబు చేతుల మీదుగా విడుదల

భూపాలపల్లి, డిసెంబర్09, (ప్రభాతవార్త)

సింగరేణిలో ఈనెల 27న జరుగనున్న గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఐఎన్‌టియుసిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కార్మికులను తెలంగాణ రాష్ట్ర ఐటీ, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు కోరారు. హైదరాబాద్‌లోని ఎంఎల్‌ఎ క్వార్టర్స్‌లో సింగరేణి ఎన్నికల మేనిఫెస్టోను మంత్రితో పాటు ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్‌తో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ



అక్టోబర్ మాసంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ కోల్‌బెల్ట్ పరిసర ప్రాంతంలో పర్యటించి ఇక్కడ సింగరేణి కార్మికుల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారంకు కృషి చేస్తామని హామీ ఇవ్వటం జరిగిందని అన్నారు. ఈనెల 20న ఐఎన్‌టియుసి జాతీయ అధ్యక్షుడు డాక్టర్ సంజీవరెడ్డి కోల్‌బెల్ట్ ప్రాంతంలో పర్యటించి విజయవంతం చేయాలని, కాంగ్రెస్ పార్టీ ఐఎన్‌టియుసికి పూర్తి సహకారం అందిస్తుందని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించి నందున అదే స్ఫూర్తితో సింగరేణిలో కాంగ్రెస్ అను బంద ఐఎన్‌టియుసిని గెలి పించా లని కోరారు. ఈ కార్య క్రమంలో జాతీయ కార్యదర్శి చంద్రశేఖర్‌తో పాటు ఐఎన్‌టియుసి సెంట్రల్ క్యాంపెనింగ్ ఇంచార్జీ వికాస్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నట్లు భూపాలపల్లి ఏరియా బ్రాంచీ వైస్ ప్రెసిడెంట్ జోగ బుచ్చయ్య తెలిపారు.

# రాజీవ్ ఆరోగ్యశ్రీ, ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం పథకాలను ప్రారంభించిన కలెక్టర్

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

ములుగు, డిసెంబర్ 9, (ప్రభాతవార్త) :

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ అన్ని స్పెషాలిటీ, మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రుల్లో ఉచిత వైద్యం, రూ. 10 లక్షల చేయూత పథకాన్ని, ఆర్టీసీ బస్సుల్లో మహిళలు, ట్రాన్స్‌జెండర్ల కు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం మహాలక్ష్మీ కార్యక్రమాలను ములుగు ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో శనివారం ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం రెండు కొత్త పథకాలను ప్రజల కోసం ప్రారంభించడం సంతోషకరమని చేయూత పథకం కింద రాజీవ్ ఆరోగ్య శ్రీ గరిష్ఠ పరిమితిని రూ. 5 లక్షల నుండి రూ. 10 లక్షల వరకు పెంచడం జరిగిందని అన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద 1600 రకాల రోగాలకు 1300 ఎంపానల్‌మెంట్ ఉన్న ఆసుపత్రుల్లో చికిత్స అందించడం జరుగుతుందని, ఈ రోజు నుండి రూ. 10 లక్షల వరకు నగదు రహిత చికిత్స ప్రజలకు అందుబాటులోకి వస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. మహాలక్ష్మీ పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, రాష్ట్రంలో ఎక్కడి నుండి ఎక్కడి వరకైనా మహిళలు, ట్రాన్స్‌జెండర్లు ఆర్టీసీల్లోని పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్ బసు్సలలో ఉచితంగా ప్రయాణించవచ్చని, గుర్తింపు కార్డు చూపించి ఉచిత ప్రయా ణం చేయవచ్చని తెలిపారు. అనంతరం మహాలక్ష్మీ చేయూత పథకాలకు సంబంధించిన పోస్టర్లను కలెక్టర్ ఆవిష్క రించి కేక్ కట్ చేశారు. మహా లక్ష్మీ పథకం కింద ఉచిత



బసు్స ప్రయాణాన్ని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించి మహిళలతో కలిసి ములుగు ఏరియా ఆసుపత్రి నుండి గట్టమ్మ దేవాలయం వరకు బస్సులో ప్రయాణించారు. కాగా బస్సులోని మహిళలకు ఎలాంటి చార్జీలు లేకుండా జీరో ఫేర్‌తో కూడిన మహాలక్ష్మీ టికెట్‌లను కలెక్టర్ స్వయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఎంఅండ్‌హెచ్‌ఓ డా. అల్లెం అప్పయ్య, డి.ఎం సురేష్, డి డబ్ల్యు ఓ ప్రేమలత ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ప్రారంభమైన ఉచిత ప్రయాణం అమలు

-గ్రీన్ జెండా ఊపి ప్రారంభించిన కలెక్టర్

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

తెలంగాణ రాష్ట్ర రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టా త్మకంగా చేపట్టిన ఆర్‌టీసీ బస్సుల్లో మహి ళలకు ఉచిత ప్రయాణం కార్యక్రమాలను శని వారం జనగామ జిల్లాకేంద్రంలో జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య జెండా ఊపి ప్రారంభించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ శివ లింగయ్య మాట్లాడుతూ కొత్తగా కొలువుదీరిన రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసు కుందని, మహిళలకు ఉచిత ప్రయాణ మార్గ దర్శకాలను వివ రించారు. పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ సర్వీసుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం ఉంటుందని, తెలంగాణ రాష్ట్ర నివాసిత మహిళలకు ఈ ఉచిత ప్రయాణం వర్తింపు ఉంటుందన్నారు. స్థానికత ధ్రువీకరణ కోసం గుర్తింపు కార్డులను ప్రయాణ సమయంలో కండక్టర్లకు చూపించాలని, కిలోమీటర్ల ప్రయాణ పరిధి విషయంలో ఎలాంటి పరిమితులు



లేవన్నారు. బస్సుల్లో ప్రయాణించే మహిళలకు జీరో టికెట్ మంజూరు చేయబడుతుందని, అంతరాష్ట్ర సర్వీసులకు తెలంగాణ పరిధిలో మాత్రమే ఉచిత ప్రయాణం వర్తింపు ఉంటుందని తెలియచేశారు. కాగా, ఉచిత ప్రయాణంతో బస్సుల్లో రద్దీ పెరిగే అవకాశం ఉందని, ఉచిత ప్రయాణం అమలులో ప్రతీ సిబ్బంది క్రమశిక్షణతో వ్యవహ రించాలని, ఓపిక, సహనంతో విధులు నిర్వర్తించాలని సూచించారు. ఉచిత బస్సు ప్రయాణం కార్యక్రమం విజయ వంతానికి ప్రజలందరూ టీఎస్‌ఆర్‌టీసీ సిబ్బందికి సహక రించాలని కోరారు. అనం తరం జిల్లాఆస్పత్రిలో ఆరోగ్యశ్రీ పథకం పెంపు అన్ని స్పెషాలిటీ మల్టీస్పెషాలిటీ ఆస్పత్రులలో ఉచిత వైద్యం పథకంను జిల్లా కలెక్టర్ శివలింగయ్య జిల్లా వైద్యాధి కారులతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రశాంత్, ఆర్‌టీసీ డీఎం జ్యోత్స్న, మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున లింగయ్య, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వేమళ్ల సత్యనారాయ ణరెడ్డి, పీసీసీ సభ్యులు డాక్టర్ లక్ష్మీనారాయణనాయక్, సంబంధిత అధికారులు, జిల్లా ఆస్పత్రి సిబ్బంది, టీఎస్ ఆర్‌టీసీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యునిగా ప్రమాణ స్వీకారం చేసిన నాయిని

ప్రభాతవార్త- బాలసముద్రం:

వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యునిగా నాయిని రాజేందర్‌రెడ్డి శనివారం శాసన సభలో ప్రమాణ స్వీకారం చేశారు. ప్రొటెం స్పీకర్ అక్బరుద్దీన్ ఓవైసి నాయిని రాజేందర్‌రెడ్డిని ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం నాయిని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



## ఎమ్మెల్యేగా రేవూరి ప్రమాణ స్వీకారం

పరకాల, డిసెంబర్ 9, (ప్రభాతవార్త)



పరకాల ఎమ్మెల్యేగా రేవూరి ప్రకాష్‌రెడ్డి పదవిప్రమాణస్వీకారం చేశారు. శనివారం మధ్యాహ్నం అసెంబ్లీలో ప్రొటెం స్పీకర్ ఓవైసీ సమక్షంలో ఆయన పరకాల ఎమ్మెల్యేగా బాధ్య తలు చేపట్టారు. పరకాల నియోజక వర్గ అభివృద్ధి తన లక్ష్యమని, ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి సహకారంతో తాను నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా నని వెల్లడించారు. ఎమ్మెల్యే బాధ్యతలు చేపట్టిన రేవూరిని పలువురు అభినందించారు.

## సోనియా జన్మదిన వేడుక..ట్రాఫిక్ జాం!

-అంబులెన్స్‌కు ఆటంకం

పరకాల-(ప్రభాతవార్త):



పరకాల పట్టణంలో నిర్వహించిన సోనియాగాంధీ జన్మదిన వేడుకల నేపథ్యంలో శనివారం పట్టణంలోని ట్రాఫిక్ జామ్ అయింది.స్థానిక బస్ స్టేషన్ చౌరస్తా సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన వేడుకల సందర్భంగా జయ డీలక్స్ రహదారిలో ట్రాఫిక్ జామ్ అయింది.అదే సమయంలో సర్కార్ దవాఖానకు పేషెంట్లను తరలిస్తున్న 108 అంబులెన్స్ అటుగా వచ్చింది.సుమారు.15 నిమిషాల అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు జాం అయిన ట్రాఫిక్‌ను తొలగించి అంబులెన్స్‌కు దారిచ్చారు.ఆ సమయంలో బస్ స్టేషన్ చౌరస్తా ప్రాంతంలో ఒక్క పోలీస్ కూడా లేకపోవడం గమనార్హం.నడిరోడ్డు మీద జరుగుతున్న వేడుకల సందర్భంగా బందోబస్తు నిర్వహించాల్సిన పోలీసులు కానరాకపోవడం గమనార్హం.అనునిత్యం రద్దీగా ఉండే జయ డీలక్స్ రోడ్డు పట్ల ట్రాఫిక్ నియంత్రణ చర్యలు తీసుకోకపోవడంలో పరకాల పోలీసులు విఫలమయ్యారని స్థానికులు తీవ్రంగా నిరసిస్తున్నారు.ఇప్పటికైనా పరకాల పోలీసులు బస్ స్టేషన్ చౌరస్తా సెంటర్ వద్ద ట్రాఫిక్ నియంత్రణ కోసం పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

పోచమ్మ మైదాన్, డిసెంబర్ 09, (ప్రభాతవార్త)

వరంగల్ తూర్పు నియోజకవర్గం కొండా దంపతుల వీరాభిమాని కొండం



శివ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రదాత, మాజీ జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీ 77వ పుట్టిన రోజు వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కొండా అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినోత్సవం

(ప్రభాతవార్త-సుబేదారి:

హనుమకొండలోని వేయి స్తంభాల గుడి నుండి అంబేద్కర్ జంక్షన్ వరకు అవినీతి వ్యతిరేక ర్యాలీని నిర్వహించారు.శనివారం అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినోత్సవం కావడంతో జ్వాల అవినీతి వ్యతిరేక సంస్థ ఆధ్వర్యంలో దున్నపోతులతో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆ సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ లంచగొండి అవినీతికి పాల్పడే అధికారులను దున్నపోతులతో సమానం.అవినీతికి పాల్పడే అధికారులు దున్నపోతులపై వాన పడినట్లే వారి ప్రవర్తనలో కూడా ఎలాంటి మార్పు ఉండడం లేదని లంచం తీసుకునేవారు ఇద్దరు నేరస్తులేనని వారికి కఠిన శిక్షలను అమలు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జ్వాల అవినీతి వ్యతిరేక సంస్థ ప్రతినిధులతో పాటు పౌరులు పాల్గొన్నారు.

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**తుంగతుర్తి, డిసెంబర్ 9 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు సోనియాగాంధీ జన్మదిన వేడుకలు తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో స్థానిక శాసనసభ్యులు మందుల సామేల్ ఆదేశాల మేరకు మండల పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు తెలంగాణ తల్లి చౌరస్తాలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి సోనియాగాంధీకి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మండలాధ్యక్షులు దొంగరి గోవర్ధన్ మాట్లాడుతూ సోనియాగాంధీ జన్మదినం రోజే గతంలో తెలంగాణ ప్రకటన వచ్చిందని, ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ ఇచ్చారన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో ఆరు గ్యారెంటీల హామీల్లో రెండింటిని సోనియాగాంధీ పుట్టిన రోజు నుంచి ప్రారంభించాలని నిర్ణయించడం సంతోషకరమన్నారు. కాంగ్రెస్ కార్యకర్తల త్యాగం, కష్టంతోనే నేడు రాష్ట్రంలో అధికారంలోకి వచ్చామన్నారు. అదేవిధంగా అసెంబ్లీ తొలి సమావేశాల్లో తుంగతుర్తి శాసనసభ సభ్యునిగా ప్రమాణ స్వీకారం చేసిన మందుల సామేల్‌కు మండల పార్టీ ఆధ్వర్యంలో శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకల్లో యువజన నాయకులు పెద్దబోయిన అజయ్‌కుమార్, పెండెం రామ్మూర్తి, ఒరుగంటి సత్యనారాయణ, కొండ రాజు, ఉప్పుల రాంబాబు, వీరబోయిన గంగరాజు, గునిగంటి రమేష్, పరుశరాం, అక్కినపల్లి రాములు, బొంకురి రంజిత్, అఖిల్, బొంకూరి జలందర్‌తో పాటు మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సోనియాగాంధీ జన్మదిన సంబరాలు

**నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 9 ప్రభాతవార్త**



భారత జాతీయ కాంగ్రెస్ నాయకురాలు సోనియాగాంధీ పుట్టినరోజు సంబరాలను శనివారం నేరేడుచర్లలో పట్టణ,మండల కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ రణపంగు నాగయ్య కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ నాయకులు రాచకొండ అజయ్,పాల్వాయి కృష్ణమూర్తి,కొణతం రాంరెడ్డి,గజ్జల కోటేశ్వరరావు, పాండునాయక్, ఆకారపు వెంకటేశ్వర్లు, సైదానాయక్,మచ్చ శ్రీనివాస్, మహ్మద్ కలీం, జాఫర్, జానీమియా, మిరియాల నాగరాజు, గోపి, సాయికుమార్, కొప్పుల శ్రీను,రంజాన్, షేక్ జానీ, చిలకరాజు జానయ్య, కృష్ణ, ప్రతాప్, శేఖర్, చారగుండ్ల వెంకటేశ్వర్లు, జనార్ధన్‌రెడ్డి, పేర్వాల రంగారెడ్డి, కాం గ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,పాల్గొన్నారు.


## కన్నుల పండువగా కార్తీక దీపోత్సవం

**మేళ్లచెరువు డిసెంబర్ 9 ప్రభాతవార్త**

స్థానిక శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో,శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో,శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభుశంభు లింగేశ్వరస్వామి ఆలయంలో,అయ్యప్పస్వామివారి ఆలయంలో,స్థానికంగా ఉన్న అన్ని దేవాలయాలలో కార్తీక మాసోత్సవాల కార్య క్రమాలలో భాగంగా కార్తీక దీపోత్సవములు, దీపారాధనలు, ఆకాశదీపోత్సవములు, కార్తీక దామోదర అభిషేకములు, అర్చనలు, గుడిసేవలు, వివిధ సాంస్కృతిక కార్య క్రమాలు కన్నుల పండువగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కొంకపాక రాధాకృష్ణ మూర్తి శర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, యాతవాకిళ్ళ భానుకిరణ్‌శర్మ, సురేంద్రశర్మ, సుధాకర్‌శర్మ, సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహన కృష్ణమాచార్యులు, నల్లాన్‌చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**పెన్‌పహాడ్, డిసెంబర్ 9, ప్రభాతవార్త:**



ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ 77వ జన్మదిన వేడుకలను శనివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తూముల సురేష్‌రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, బాణా సంచా కాల్చి, మిఠాయిలు పంచి పెట్టారు. అనంతరం సురేష్‌రావు మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ అని రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం మళ్లీ వచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్‌పిటీసీ పిన్నమనేని కోటేశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి ఆర్తి కేశయ్య, బెల్లంకొండ శ్రీరాములు, గజ్జెల సైదిరెడ్డి, దారావత్ శ్రీను, దూబ్లా నాయక్, యర్రం శెట్టి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**మోతె, డిసెంబర్ 9, ప్రభాతవార్త:** మండల పరిధిలోని సిరికొండ గ్రామంలో కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసుదన్‌రెడ్డి ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో ప్రధానిగా అవకాశం వచ్చిన త్యాగం చేసిన గొప్ప నాయకురాలు అని, తెలంగాణ ఇచ్చిన గొప్ప మహోన్నత వ్యక్తి కొనియాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతుందని, పేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు నందిగామ కృష్ణారెడ్డి, ఉపసర్పంచ్ బొర్ర మధు, వార్డు మెంబర్లు, జలందర్‌రెడ్డి, గోవర్ధన్‌చారి, మండల సీనియర్ నాయకులు కుప్పరాజు సతీష్, బాబు, గునగంటి వెంకటనారాయణగౌడ్, ఉపేందర్‌గౌడ్, యట సైదులు ముదిరాజ్, రాజిరెడ్డి, బాను సుందర్‌రెడ్డి, రాజు, సైదులు, గ్రామయూత్ అధ్యక్షులు బొర్ర వెంకటేష్, ఎన్ఎస్‌యుఐ యూత్ మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం పథకం పట్ల హర్షం

**హుజూర్‌నగర్‌రూరల్ డిసెంబర్ 9 ప్రభాతవార్త**



కాంగ్రెస్ పార్టీ మానిఫెస్టోలో ప్రకటించిన విధంగా అధికారంలోకి రాగానే మహిళలకు ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణం అందించే మహాలక్ష్మి పథకం అమలు చేయడంపట్ల కాంగ్రెస్ పార్టీ మహిళ పట్టణ అధ్యక్షురాలు చెప్పిడి సావిత్రి ఆధ్వర్యంలో శనివారం మాధవరాయినిగూడెం బస్టాప్ వద్ద కేక్ కట్‌చేసి సంబరాలు చేశారు. ఈ సందర్భంగా హుజూర్‌నగర్ నుండి కోదాడ వెళుతున్న ఆర్టీసిబస్సులో ప్రయాణించి కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న మహాలక్ష్మి పథకం సద్వినియోగం చేసుకోవాలని మహిళ ప్రయాణీకులను కోరారు. ఈ కార్య క్రమంలో మహిళ విభాగం మండల అధ్యక్షురాలు గడ్డం వెంకటమ్మ,నాయకులు గడ్డం అంజయ్య,మోదాల సంజీవరావు, శ్రీలత, త్రివేణి, అనిత, నాగరత్నం, మహిళ నాయకురాళ్ల పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రధాత సోనియా గాంధీ

**వేములపల్లి, డిసెంబర్ 9 ప్రభాతవార్త:**



తెలంగాన ప్రధాత, త్యాగశీలి అఖిలభారత కాంగ్రెస్ కమిటీ మాజీ జాతీయ అధ్యక్షురాలు తెలంగాణ తల్లి సోనియా గాంధీ అని వేములపల్లి మాజీ సర్పంచ్‌లు రెగట్టే రవీందర్‌రెడ్డి, నగవెల్లి మధులు అన్నారు. శనివారం వేములపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అఖిలభారత కాంగ్రెస్ కమిటీ మాజీ జాతీయ అధ్యక్షురాలు సోనియాగాంధీ వేడుకలను పురస్కరించుకుని సోనియా గాంధీ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం, కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం వందలాది మంది విద్యార్థుల బలిదానాలకు చలించి అరవైఏండ్ల ఆకాంక్షను నెరవేర్చిన తెలంగాణ తల్లి సోనియా గాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాలి కాంతారెడ్డి, అమిరెడ్డి రాంరెడ్డి, పుట్టల పెద్ద వెంకన్న, మహమ్మద్ నవీద్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములకు ఎస్ఐ అన్నదానం

**కేతేపల్లి,డిసెంబర్ 09, ప్రభాతవార్త:** కేతేపల్లి మండల కేంద్రంలో అయ్యప్ప స్వాములకు కేతేపల్లి ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్ అన్నదానం చేశారు. స్థానిక శివాలయంలో ఈకార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు అధ్యాత్మిక చింతనను అలవర్చుకొని ప్రశాంత జీవనం సాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

**ఆలేరు, డిసెంబర్ 9, ప్రభాతవార్త:** ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక ఇందిరా భవన్‌లో శనివారం ఏఐసీసీ అధ్యక్షురాలు సోనియాగాంధీ జన్మదిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎంఎ ఏజాజ్, మండల అధ్యక్షులు కొండ్రాజు వెంకటరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం కేట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఓబిసి రాష్ట్ర కార్యదర్శి ఎగ్గిడి శ్రీశైలం, ఎంపీపీ అశోక్, కట్టెగొమ్ముల విద్యాసాగర్‌రెడ్డి, కౌన్సిలర్ చింతలపని సునీత శ్రీనివాస్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ముదిగొండ శ్రీకాంత్, వట్టిలప్లి సిద్దిరాజు, శ్రీరాములు, వెంకటస్వామి, కర్రె అజయ్, లోకేస్, విక్రమ్, సర్పంచ్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

## ఆరోగ్యశ్రీ, ఉచిత బస్సు ప్రయాణ పథకాలను ప్రారంభించిన కలెక్టర్

**భువనగిరి ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే అన్నారు. శనివారం భువనగిరి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10లక్షలకు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం గతంలో రూ.5లక్షలు ఉన్న ఆరోగ్యశ్రీ పరిమితిని ప్రస్తుతం రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద రూ.10లక్షలకు పెంచడం జరిగిందని, ఈ పథకం కింద ప్రభుత్వ ఆసుపత్రులలో పాటు గుర్తింపు పొందిన ప్రైవేటు ఆసుపత్రుల్లో రూ.10లక్షల వరకు ఉచిత వైద్య సౌకర్యం కల్పించడం జరుగుతుందని వివరించారు. ఈ సందర్భంగా ఆరోగ్యశ్రీ పథకం పోస్టరును ఆవిష్కరించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కలెక్టర్ ప్రారంభించి, అదే బస్సులో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నుండి భువనగిరి బస్టాండ్ వరకు మహిళలు, అధికారులతో కలిసి ప్రయాణం చేశారు. ఈ కార్యక్రమాలలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏ.భాస్కరరావు, యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి కార్యనిర్వాహక అధికారి ఎన్.గీత, యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్‌పర్సన్ సుధా హేమేందర్ గౌడ్, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి అన్నపూర్ణ, జిల్లా రోడ్డు రవాణా అధికారి సురేందర్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పరిపూర్ణాచారి, ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ చిన్న నాయక్, ఆర్టీసీ డివిజనల్ మేనేజర్ శ్రీనివాస్ గౌడ్, మహిళలు, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.






# కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:**

యాదగిరిగుట్ట పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు యాదగిరిగుట్ట పట్టణ అధ్యక్షులు, నాయకులు, యాదాద్రి మున్సిల్ చైర్మన్, కౌన్సిలర్ నిర్వహించారు. అనంతరం సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా 6 గ్యారంటీలలో భాగంగా శనివారం మహాలక్ష్మి పథకం మహిళలకు ఉచిత బస్ సౌకర్యం ప్రారంభం, రాజీవ్ ఆరోగ్యశ్రీ ఆరోగ్య సమస్యల చికిత్సల కోసం 10 లక్షల వరకు పెంపు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి కాంగ్రెస్ మండల అధ్యక్షులు కానుగు భలరాజ్ గౌడ్, పట్టణ అధ్యక్షులు బందరాపు బిక్షపతి గౌడ్, మాజీ ఉపసర్పంచ్ గుండ్లపల్లి భారత్ గౌడ్, 8వ వార్డు కౌన్సిలర్ ముక్కర్ల మల్లేష్ యాదవ్, గుడ్ల వరలక్ష్మి, సుడుగు జీవన్ రెడ్డి, పచ్చిమట్ల మనోజ్, గుండ్లపల్లి నరసింహ, భరిగే రంచెందర్, గందమల్ల ఉపేందర్, కిసరీ భాలరాజ్, సుదగాని వెంకటేష్, కొమ్మగాని రాము, పల్లేపాటి మహేష్, గుండు నరసింహ, గుడ్ల నరేష్, ఎండీ.సలీం, మొహమ్మాద్, మిట్ట చెందర్, భల్ రెడ్డి, పస్ల శ్రీనివాస్, సాయిలు, కూరగాయల కృష్ణ, పల్లపు బాలయ్య, బిట్టు కిషోర్, గుండు జ్యోతి, కస్తూరి, గిండ్లపల్లి రాము, కొమ్మాగాని నరసింహ, పల్లేపటి శ్రీను, ముక్కార్ల రాజు, బండ నర్సింహులు, తదితర కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



**తుర్కపల్లి ప్రభాతవార్త:**

తుర్కపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల కార్యానిర్వాహక అధ్యక్షులు చాడ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి సోనియాగాంధీ జన్మదిన సందర్భంగా ఆమె చిత్రపటానికి పాలాభిషేకం చేసి, కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆలేరు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ధనవత్ శంకర్ నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 60 ఏళ్ల తెలంగాణ ప్రత్యేతక తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన సోనియా గాంధీకి తెలంగాణ ప్రజలు రుణపడి ఉంటారని, విద్యార్థుల ఆత్మ బలిదానల చెలిచి, తెలంగాణ ప్రజల గుండెల్లో కాంగ్రెస్ పార్టీ ప్రత్యేకమైన స్థానం ఏర్పడి ఉన్నదన్నారు. సోనియా గాంధీ జన్మదిన సందర్భంగా వారికీ తెలంగాణ ప్రజలు కానుకగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావాలని, ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్త పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉప అధన్యక్షులు ధానవత్ భాస్కర్ నాయక్, ఎంపీటీసీలు ధానవత్ మోహన్ బాబు నాయక్, వనజ హన్మంత్ రెడ్డి, సీనియర్ నాయకుడు పూలపల్లి వెంకటేష్, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ డోంకేనా వెంకటేష్, మండల మహిళ అధ్యక్షురాలు అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, మండల కాంటెస్టెడ్ జెడ్పిటిసి భూక్య రాజారామ్ నాయక్, మండల బీసీ సెల్ చైర్మన్ రామగోని వెంకటేష్ గౌడ్, మండల ఎస్టీ సెల్ చైర్మన్ పట్టు నాయక్, మండల ఎస్సీ సెల్ చైర్మన్ రఘు, జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు ఏడ్ల చంద్ర శేఖర్ రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శి బానోత్ వినోద్ నాయక్, మండల ఎస్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సుధాకర్ నాయక్, తుర్కపల్లి టౌన్ అధ్యక్షులు మహిపాల్ రెడ్డి, తుర్కపల్లి మాజీ సర్పంచ్ సోమల వెంకటేష్, మండల యూత్ కాంగ్రెసన అధ్యక్షులు బాలు యాదవ్, మండల నాయకులు సురేందర్ నాయక్, రాములు నాయక్, ఏరుకల వెంకటేష్, కాసనా నాయక్, సురేష్ నాయక్, పంగల కృష్ణయ్య, బిక్షపతి నాయక్, మైలారం శ్రీను, రాదాకృష్ణ, శ్రవీన్, ఉమ్లా నాయక్, ఆకుల శేఖర్, బండారి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# విజ్ఞాన్ హై స్కూల్‌లో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:**

యాదగిరిగుట్ట మండలంలోని విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌లో ఘనంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. ఈ స్వపరిపాలన దినోత్సవంలో విద్యార్థులు ఒకరోజు ఉపాధ్యాయులుగా తమ తమ పాత్రలను పోషించారు. ఈ స్వపరిపాలన దినోత్సవంలో ప్రిన్సిపాల్‌గా కే.కృతికారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్‌గా జీ.శ్రీనయన్, కే.బాలాజి, కలెక్టర్‌గా ఏ.తేజస్విని, డీఈఓగా ఎం.ధనుసాయిరెడ్డి, డీవైఈఓగా వై.శృతి, ఎంఈఓగా వై.సమీర తమ పాత్రలను వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఐ.రాంరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ రమాదేవి, ఉపాధ్యాయులుగా తమ పాత్ర పోషించిన విద్యార్థులందరికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీచర్స్ అందరూ పాల్గొని విద్యార్థులకు అభినందనలు తెలిపారు.






# బీర్ల ఐలయ్య అనే నేను

## అతి సాధారణ కుటుంబం నుండి అసెంబ్లీ వరకు
## బీర్ల ఐలయ్య పయనం స్పూర్తిదాయకం



**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :**

ఇటీవల జరిగిన తెలంగాణ రాష్ట్ర సార్వత్రిక ఎన్నికల్లో ఆలేరు అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి అత్యధిక మెజార్టీతో గెలుపొందిన బీర్ల అయిలయ్య శనివారం జరిగిన అసెంబ్లీ సమావేశంలో బీర్ల ఐలయ్య అనే నేను అంటూ ప్రమాణ స్వీకారం చేశారు. బీర్ల అయిలయ్యకు రాజకీయ కుటుంబనేపథ్యంలో లేకపోవడం కాకుండా అతిసాధారణ వ్యక్తి నుండి నేడు ఎమ్మెల్యేగా ఎదిగిన తీరు పలువురికి ఆదర్శనీయమని వక్తలు పేర్కొంటున్నారు. గత 30 సంవత్సరాలుగా కాంగ్రెస్ జెండా మోస్తూ ఆ పార్టీ కొమ్ముకాస్తూ ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా జెండాను భుజం మార్చాడే తప్ప జెండాను మాత్రం వదలలేదని రాజకీయ విశ్లేషకుల భావన.



### బీర్ల అయిలయ్య ప్రస్తానం ఇలా ..

ప్రస్తుత ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య 2000 సంవత్సరం నుండి 2006వ సంవత్సరంలో నీటి సంఘం చైర్మన్‌గా, 2006 -2011లో సైదాపురం సర్పంచ్‌గా, 2013 -18 మధ్యలో యాదగిరిగుట్ట ఎంపీటీసీ సభ్యుడిగా పనిచేశారు. రాజకీయ పరంగా వస్తే యాదగిరిగుట్ట మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా పనిచేశారు. అదేవిధంగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు.

# యాదాద్రీషుని సేవలో హై కోర్టు న్యాయమూర్తి సీ.వీ.భాస్కర్‌రెడ్డి

**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :**

యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారిని శుక్రవారం తెలంగాణ రాష్ట్ర హై కోర్టు న్యాయమూర్తి సీ.వీ.భాస్కర్‌రెడ్డి కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. ముందుగా దేవస్థానం వద్దకు చేరుకున్న ఈయనకు దేవస్థాన అధికారులు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించి అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకస్వాములు వేదాశీర్వచనం అందజేయగా అధికారులు శ్రీస్వామి వారి ప్రసాదాన్ని వితరణ గావించారు.



## అట్టహాసంగా ప్రారంభమైన గురుకుల తొమ్మిదవ రాష్ట్రస్థాయి క్రీడలు

రాజాపేట ప్రభాతవార్త: తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో 2023-24 సంవత్సరంకు సంబంధించిన 9వ రాష్ట్ర స్థాయి స్పోర్ట్స్ మీట్ రాష్ట్రవ్యాప్తంగా 4 వేదికల్లో ఈనెల 9 నుండి 12 తేదీ వరకు జరుపబడుతున్న క్రీడల్లో భాగంగా మొదటిరోజు శనివారం రాజాపేటలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల, కళాశాలలో జరుగుచున్న కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా తెలంగాణ సాంఘిఖ సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ జాయింట్ సెక్రెటరీ, సక్రునాయక్, ఎస్‌డిసిసి చైర్మన్ అనురాధ, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్, రాజాపేట ఎంపీపీ గోపగని బాలమణి యాదగిరి గౌడ్, రాజాపేట సర్పంచ్ ఆడేపు ఈశ్వరమ్మ శ్రీశైలం, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ ఎం.రమేశ్, వార్డు మెంబర్ ఎర్రగోకుల జశ్వంత్, నల్లగొండ ప్రాంతీయ సమన్వయాధికారిని ఎన్.అరుణ కుమారి, యాదాద్రి ప్రాంతీయ సమన్వయాధికారిని రజిని, యాదాద్రి జిల్లా సమన్వయ అధికారి శ్రీరామ్ శ్రీనివాస్ హాజరయ్యారు. అదే విధంగా వివిధ పాఠశాలల, కళాశాలల ప్రిన్సిపాల్స్ పిడి, పీఈటీలు కూడా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి స్థానిక పాఠశాల ప్రిన్సిపాల్ సిహెచ్.నరసింహ చారి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన సక్రు నాయక్ జ్యోతి ప్రజ్వలన చేసి, మహనీయుల చిత్రపటములకు పూలమాలలు సమర్పించారు. వందేమాతరం జాతీయగీతంను ఆలపించారు. తర్వాత అతిథులందరూ ఓవరాల్ ఇంచార్జి ఉదయ్ భాస్కర్, క్రీడల ఆర్గనైజింగ్ సెక్రెటరీ శ్రీనివాస్ సహకారంతో జాతీయ, ఒలింపిక్స్, సొసైటీ జెండాలను ఎగురవేశారు. ఇందులో భాగంగా వివిధ కళాశాలల నుండి వచ్చిన క్రీడాకారులు మార్చ్ ఫాస్ట్‌ను అంగరంగ వైభోగంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి సక్రు నాయక్ మాట్లాడుతూ.. ఈ క్రీడల పోటీలను స్ఫూర్తిగా తీసుకొని, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి వరకు ఎదగాలని క్రీడాకారులను ఉత్తేజపరిచారు. గౌరవ అతిథిగా వచ్చిన అనురాధ, బాలమణి, ఈశ్వరమ్మ, జ్యోతి మాట్లాడుతూ.. క్రీడల్లో పాల్గొనే విద్యార్థులు శారీరకంగా, మానసికంగా బలపడాలంటే క్రీడలు చాలా ఉపయోగ పడతాయని చెప్పారు. జీవితంలో గెలుపు ఓటములు సహజమని, ఈరోజు ఓటమే రేపటి విజయానికి తొలిమెట్టు అని తెలిపారు. జాతీయ స్థాయిలో రాణించుటకు ఈ పోటీలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. ఆర్‌సిఓఎన్ రజిని మాట్లాడుతూ.. నిరంతర సాధనతోనే విద్యార్థులు అన్ని రంగాలలో అభివృద్ధిని సాధిస్తారని చెప్పి క్రీడాకారులను ఉత్సాహ పరిచారు. పాఠశాల ప్రధానాచార్యులు మాట్లాడుతూ.. విద్యార్థులు సాధించిన ప్రగతిని ప్రస్తావిస్తూ విద్యార్థులు ఇంకా అన్ని రంగాలలో ప్రగతిని సాధించాలని కోరారు. రాజాపేటలో రాష్ట్రస్థాయి క్రీడల నిర్వహణ సందర్భంగా పండుగ వాతావరణం నెలకొంది.





## బాహుపేట గ్రామంలో ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు



యాదగిరిగుట్ట ప్రభాతవార్త: యాదగిరిగుట్ట మండలంలోని బాహుపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదిన సందర్భంగా, మహిళలకు ఉచిత బస్సు, 10 లోల ఆరోగ్య బీమా అమలవుతున్న సందర్భంలో సోనియా గాంధీ, రేవంత్ రెడ్డి, బీర్ల ఐలయ్యల చిత్రపటాలకు పాలాభిషేకం చేయడం జరిగింది. ఇందులో ముఖ్యఅతిథులుగా యాదగిరిగుట్ట ఎంపీపీ చీర శ్రీశైలం పాల్గొన్నారు. గ్రామ శాఖ మోటె శంకర్, మాజీ సర్పంచ్ కొరటిపండు సిద్దయ్య గౌడ్, కంకల భాస్కర్, పల్లెపు రవి, కుండె సిద్దులు, గజం సామి, పంజాల దశరథ, ఆరే సిద్దయ్య, కొరకంటి బాబు, చీర కిరణ్, గంజ ఆంజనేయులు, అశోక్, సురేష్, బీరయ్య, యాదయ్య, మల్లేశం, బహుపేట కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రాజాపేటలో ఘనంగా సోనియా జన్మదిన వేడుకలు

### కేక్ కట్ చేసి ఆసుపత్రిలో పండ్ల పంపిణీ చేసిన కాంగ్రెస్

రాజాపేట ప్రభాతవార్త: కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ జన్మదిన వేడుకలు శనివారం రాజాపేటలో ఘనంగా నిర్వహించారు. ఇందిరాగాంధీ విగ్రహం ముందు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీకి రుణపడి ఉన్నామని, ఆమె కలలు కన్నా తెలంగాణ ఆవిష్కరణ కోసం అందరూ భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచి ఆడేపు ఈశ్వరమ్మ శ్రీశైలం, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాలే సుమలత, ఇతర మహిళలు, కాంగ్రెస్ సీనియర్లు కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. అనంతరం రాజాపేటలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ చేశారు. నినాదాలు చేస్తూ కార్యక్రమాన్ని నిర్వహించారు. సీఎం రేవంత్ రెడ్డి జిందాబాద్, సోనియా గాంధీ నాయకత్వం వర్ధిల్లాలి , ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు గౌటె లక్ష్మణ్, నమిల కేదారి, వార్డు సభ్యురాలు ఉమా, సిల్వేరు బాలరాజు గౌడ్, మేడిశెట్టి సురేందర్, ఐరేని నవీన్ కుమార్, నాగిర్తి రాజిరెడ్డి, అంకతి బాలయ్య, మసిరెడ్డి సురేందర్ రెడ్డి, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు రంజి నాయక్, విఠల్ నాయక్, ఆకిరెడ్డి రమేష్, నర్సెట్టి కనకయ్య, వైరాగ్యం చంద్రశేఖర్, గుర్రం శ్రవణ్ కుమార్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మహిళలకు స్వేచ్ఛ స్వాతంత్ర్యం




రాజాపేట ప్రభాతవార్త: కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ జన్మదిన కానుకగా కాంగ్రెస్ ప్రభుత్వం శనివారం ప్రారంభించిన మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాలే సుమలత పాల్గొని మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో మహిళలకు నిజమైన స్వేచ్ఛ స్వాతంత్రం లభిస్తుందని తెలిపారు. మహిళలు, బాలికలు, యువతుల పక్షాన ఆమె ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచి ఆడేపు ఈశ్వరమ్మ శ్రీశైలం, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాలే సుమలత, ఇతర మహిళలు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. అనంతరం రాజాపేటలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు గౌటె లక్ష్మణ్, నమిల కేదారి, వార్డు సభ్యురాలు ఉమా, సిల్వేరు బాలరాజు గౌడ్, అంకతి బాలయ్య, మసిరెడ్డి సురేందర్ రెడ్డి, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు రంజి నాయక్, విఠల్ నాయక్, ఆకిరెడ్డి రమేష్, నర్సెట్టి కనకయ్య, వైరాగ్యం చంద్రశేఖర్, గుర్రం శ్రవణ్ కుమార్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కుంభం అనిల్‌ను సన్మానించిన గౌస్ కొండా గ్రామ శాఖ



భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త: ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో భువనగిరి అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి అత్యధిక మెజార్టీతో గెలుపొంది శనివారం అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేయనున్న సందర్భంలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డిని గౌస్ కొండా గ్రామ శాఖ తరపున శనివారం గౌస్ కొండా గ్రామ శాఖ అధ్యక్షులు గూడూరు గోపాల్ రెడ్డి, ఉపాధ్యక్షులు మునుకుట్ల నరేష్ గౌడ్, మధిత అశ్వన్ రెడ్డి, కోశాధికారి బాలమాసిరాజు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వరికుప్పల బాలకృష్ణ, కార్యవర్గ సభ్యులు మద్దిరహణ రెడ్డి, శ్రవణ్ గౌడ్, కాసుల పాండు గౌడ్ తదితరులు సన్మానించారు.

## శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో శివపార్వతుల కళ్యాణోత్సవం, సామూహిక వ్రతాలు



రాజాపేట ప్రభాతవార్త: రాజాపేట మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో ఈనెల 11వ తేదీ సోమవారం మాస శివరాత్రి పురస్కరించుకొని కార్తీక మాసం చివరిరోజు సందర్భంగా విశేష పూజలు జరగనున్నాయి. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ పూజలు నిర్వహించనున్నారు. ఉదయం 9 గంటలకు శ్రీ శివపార్వతుల కళ్యాణోత్సవం అనంతరం సామూహిక సత్యనారాయణ స్వామి వ్రత పూజలు, వేద ఆశీర్వచనం, తీర్థ ప్రసాద వితరణ, అన్నదాన కార్యక్రమాలు జరుగుతాయి. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ స్వామివారి ఆశీస్సులు పొందాలని తెలిపారు.

## ఘనంగా వేదిరె రాంచంద్రరెడ్డి 36వ వర్ధంతి

భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త: ప్రథమ భూదాత వేదిరె రాంచంద్రరెడ్డి 36వ వర్ధంతిని పురస్కరించుకొని శనివారం వినోభా సేవా సంఘం ఆధ్వర్యంలో రాంచంద్రరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వినోబ సేవా సంఘం అధ్యక్షులు కొయ్యడ నర్సింహ గౌడ్, వినోభ సేవా సంఘం ప్రధాన కార్యదర్శి వేశాల మురళి, చిటిమల్ల బస్వలింగం గుప్త, చింతకింది యాదగిరి, బల్లదర్శన్, పెండెం కృష్ణ, సీత వెంకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను సన్మానించిన మేడిశెట్టి సురేష్

రాజాపేట ప్రభాతవార్త: ఆలేరు ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీ బీర్ల ఐలయ్య రికార్డ్ స్థాయిలో మెజారిటీతో గెలుపొంది శనివారం ప్రమాణ స్వీకారోత్సవానికి బయలుదేరుతున్న సందర్భంగా రాజాపేటకు చెందిన యువజన కాంగ్రెస్ నాయకులు మేడిశెట్టి సురేష్ ఘనంగా సత్కరించారు. యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారి అభిషేక లడ్డు ప్రసాదం అందజేశారు. బీర్ల ఐలయ్య కుటుంబం పేరున అష్టోత్తర పూజలు నిర్వహించారు.

## ఘనంగా సోనియా గాంధీ జన్మదినోత్సవ వేడుకలు



**ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:** ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు, తెలంగాణ రాష్ట్ర ప్రధాత సోనియా గాంధీ జన్మదినోత్సవ వేడుకలను పురస్కరించుకుని ఆత్మకూరు మండలం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్ కేక్ కట్ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఆంధ్రలో పార్టీని కోల్పోయిన సరే తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షల మేరకు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేసిన సోనియా గాంధీకి ప్రజలు నమ్మి అధికారం ఇచ్చినందుకు వారి ఆకాంక్షలను నెరవేర్చే దిశగా ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్యల నాయకత్వంలో పని చేస్తామని అన్నారు. సోనియా గాంధీ జన్మదినోత్సవం సందర్భంగా మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, తెల్ల రేషన్ కార్డు దారులకు 10 లక్షల నుండి ప్రారంభించుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కందడి అనంత రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు, మండలాల సర్పంచుల ఫోరం అధ్యక్షులు జన్నాయికోడె నగేష్, మండల ఎంపీటీసీ ఫోరం అధ్యక్షులు మర్యాల వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ సోలిపురం మల్లారెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు నాగం లోత్మారెడ్డి, ఓబీసీ మండల అధ్యక్షులు బత్తిని ఉప్పలయ్య, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పాశం వినోద వెంకట్ రెడ్డి, ఎస్సీ సెల్ ఏనుతల నగేష్, ఉపసర్పంచ్ దొంతరబోయిన నవ్య భాస్కర్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కుంభంను సన్మానించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చిక్కుల వెంకటేశం

**భువనగిరి, ప్రభాతవార్త :** భువనగిరి నూతన ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ఎమ్మెల్యేగా శాసనసభలో ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా భువనగిరి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చిక్కుల వెంకటేశం ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. భువనగిరి నియోజకవర్గంలో 40 సంవత్సరాల తరువాత కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందడం పట్ల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, హర్షం వ్యక్తం చేస్తూ శనివారం అసెంబ్లీ ప్రమాణ స్వీకారానికి వెళ్ళిన కుంభం అనిల్‌కుమార్‌రెడ్డికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. 40 సంవత్సరాల తరువాత కాంగ్రెస్ పార్టీపై నమ్మకంతో అదేవిధంగా కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిపై నమ్మకంతో ఓట్లు వేసిన భువనగిరి



నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగయ్య, ఎడ్ల శ్రీనివాస్, ముచ్చల సత్యనారాయణ, చుక్క స్వామి, చిన్న శ్రీనివాస్, బాల్ ద ఐలయ్య, మచ్చపొందు, తదితరులు పాల్గొన్నారు.

## అడ్డగూడూరులో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



**అడ్డగూడూరు ప్రభాతవార్త:** ఏఐసీసీ అగ్రనాయకురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలను శనివారం మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తా వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పోలెబోయిన లింగయ్య యాదవ్ హాజరై కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీ హామీల్లో రెండింటిని సోనియాగాంధీ పుట్టిన రోజున ప్రారంభించడం సంతోషకరమన్నారు. ఈ వేడుకలలో నాయకులు రాచకొండ రమేష్, నిమ్మనగోటి జోజి, ఎంపీటీసీ భారతమ్మ, గూడెపు పాండు, పూలపెల్లి సోమిరెడ్డి, గోలి రాంరెడ్డి, బాలెంల రమేష్, చెరుకు వెంకన్న, చెడె మహేందర్, కమ్మంపాటి సోమన్న తదితరులు పాల్గొన్నారు.

## మాదాపూర్ గ్రామంలో సెమీ క్రిస్మస్ వేడుకలు



**తుర్కపల్లి ప్రభాతవార్త:** తుర్కపల్లి మండలం మాదాపురం గ్రామంలో శనివారం ఆదరణ చిల్డ్రన్స్ హోమ్‌లో సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ భూక్యా సుశీల రవీందర్ నాయక్, చైల్డ్ లేబర్ ఆఫీసర్ జయశ్రీ, చైల్డ్ లేబర్ కమిటీ సభ్యులు పి.సైదులు పాల్గొని ఆదరణలో చదువుతున్న పేద పిల్లలకు క్రిస్మస్ వేడుకల్లో భాగంగా స్వెటర్లు, దుప్పట్లను పంపిణీ చేశారు. బ్లెస్ బాల్ వాడి కేంద్రాలు గోవింద తండా, గోగులు గుట్ట తండా, కేంద్రాల్లో చదువుతున్న పిల్లలకు స్వెటర్లు దుప్పట్లు ఇతర సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం పట్ల అధికారులు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్లెస్ బాప్టిస్ట్ చర్చ్ సౌత్ లాలాగూడ కమిటీ అధ్యక్షులు కమలాకర్ ఆనంద్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ పి.జడ్సన్, చర్చి కమిటీ, మహిళా ఫెలోషిప్ కమిటీ, ఆదరణ చిల్డ్రన్ హోమ్ మాదాపూర్, వార్డెన్, బాల్వాడీ టీచర్లు, ఆయాలు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

**మోత్కూరు, ప్రభాతవార్త :** మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏఐసీసీ అధ్యక్షురాలు సోనియాగాంధీ పుట్టిన రోజు వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. కేక్‌ను కట్ చేసిమిఠాయిలు పంచిపెట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఒంగోలు సత్యనారాయణ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుడగోని రామచంద్రగౌడ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు అవిశెట్టి అవినిమల్లు, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శులు మందుల సురేష్, కార్పొతుల వెంకన్న, కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ అధ్యక్షుడు కారుపోతుల శ్రీను, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు ముద్దం జయశ్రీ, పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పురుగుల నరసింహయాదవ్, గుండు శ్రీను, అన్నెపు నర్సింహ, పల్లపు సమ్మయ్య, జినుకల కనకయ్య, ఎర్రబెల్లి యాదయ్య, బద్దం నాగార్జునరెడ్డి, కూరెళ్ళ నరసింహ, కురుమిళ్ల రాములు, మెంట నరసింహ, కూరల శ్రీరాములు, సుంకిశాల యాదగిరి, సుంకిశాల అనిల్, మెంట రాజు, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి



**తుర్కపల్లి ప్రభాతవార్త:** విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి చెందిన సంఘటన తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామ పరిధిలోని కీమా తండాలో శనివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తండాకు చెందిన రమావత్ నరేష్(25) తండాలో రాత్రి కరెంటు రాకపోవడంతో కరెంటు ఎందుకు రావడం లేదని ట్రాన్స్ఫారం వద్దకు చూడటానికి వెళ్లడంతో అక్కడ ప్రమాదవశాత్తు కాలుకు ఎర్త్ వైర్ తగలడంతో అక్కడికక్కడే కరెంటు షార్ట్‌తో మృతి చెందాడు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

### మృతుని బంధువుల ఆధ్వర్యంలో ధర్నా

విద్యుత్ షాక్‌తో మరణించిన నరేష్ మృతదేహంతో బంధువులు, కుటుంబ సభ్యులు తుర్కపల్లి మండల కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు తమకు న్యాయం జరగాలని డిమాండ్ చేస్తూ రాస్తారోకో నిర్వహించారు. అనంతరం సంఘటన స్థలానికి చేరుకున్న సీఐ సురేందర్ రెడ్డి వారి ధర్నాను విరమింప చేశారు. ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించడంతో రెండు గంటల పాటు రెండు మూడు కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. ప్రభుత్వపరంగా ఆదుకుంటామని విద్యుత్ అధికారులు తెలియజేశారు.

## ఇంటి సమస్య గురించి సీఎం రేవంత్‌కు వినతి



**ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ప్రజాదర్బార్‌లో భాగంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆత్మకూర్(ఎం) పల్లెపహాడ్ వాసి గజ్జెల్లి పెద్ద యాదగిరి కుమారుడు హరిబాబు తమ ఇంటి సమస్య గురించి వినతిపత్రం అందజేశారు. రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## రాయగిరిలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



**భువనగిరి ప్రభాతవార్త:** సోనియా గాంధీ 78వ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నాయకులు పల్లర్ల యాదగిరి ఆధ్వర్యంలో రాయగిరిలో ఘనంగా నిర్వహించారు. సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణీ చేశారు. నూతన ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో భాగంగా గృహ లక్ష్మీ పథకం కింద మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం పథకాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సేవాదళ్ చీఫ్ ఆర్గనైజర్ శ్యామల రవీందర్, మాజీ వార్డు మెంబర్ ఫసయొద్దీన్, సీనియర్ నాయకులు మద్దూర్ రవీందర్ రెడ్డి, బొజ్జ నవీన్, గుండ్ల రామకృష్ణారెడ్డి, పోచంపల్లి ఏర్పుల ఎల్లేష్, మచ్చ రాజు, కొత్త జంగిర్, పొలాల శేఖర్, భాస్కర్, మేడబోయిన మల్లేష్, బొజ్జ జగన్, బొజ్జ రవి, కొజ్జా సతీష్, ముత్యాల వెంకటేష్, మేడబోయిన మహేష్, సుధగాని మధు, మారపల్లి శేఖర్, చింతల శివకుమార్, చింతల బిక్షపతి, చింతల యాదగిరి, చింతలబద్రి పల్లెర్ల శివకుమార్, సార జవీన్, పరశురాం, సిలివేరి హరి, కొత్త చింటూ, చింతల రాజమణి, లక్ష్మి, ఏర్పుల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీలను విస్మరిస్తే ప్రజల గొంతుకగా నిలుస్తాం

**పెద్దపల్లి బిఎస్పి అసెంబ్లీ ఇన్‌ఛార్జి దాసరి ఉష**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను విస్మరిస్తే ప్రజల గొంతుకగా నిలుస్తామని పెద్దపల్లి బిఎస్పి అసెంబ్లీ ఇన్‌ఛార్జి దాసరి ఉష అన్నారు. శనివారం పెద్దపల్లి జిల్లా బీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. నియోజక వర్గం ప్రధానంగా ప్రజలకు కావాల్సిన అంశాలను వివరించారు. ముందుగా అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపొందిన నేడు పెద్దపల్లి ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన చింతకుంట విజయ రమణా రావుకు ఆమె శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజక వర్గాన్ని ఇండస్ట్రియల్ ఏరియాగా ఏర్పాటు చేసి, చిన్న కుటీర పరిశ్రమలతో మహిళా లోకానికి, యువకులకు, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాల కల్పించాలని అన్నారు. అనుమతి లేని మద్యం దుకాణాలను బెల్ట్ షాపులను నిర్మూలించాలని అన్నారు. అక్రమ మట్టి దందాలు, ఇసుక మాఫియా చేసిన నాయకులను ఆధారాలతో బయట పెట్టాలని అన్నారు. ఎలిగేడు మండలం దూళికట్ట గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న అంతర్జాతీయ స్థాయి గుర్తింపు పొందిన బౌద్ధ స్థూపాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని అన్నారు. పెద్దపల్లి బస్సు డిపో ఏర్పాటు చేసి, ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు. అన్యాయం, అవినీతి ఎక్కడ జరిగినా ముందు వరుసలో బిఎస్పి ఉండి ప్రజల శ్రేయస్సు కోసం అలుపెరగని పోరాటం చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తోట వెంకటేష్ పటేల్, జిల్లా మహిళా కన్వీనర్ పూరెల్ల స్వప్న గౌడ్, అసెంబ్లీ అధ్యక్షులు బొంకూరి దుర్గయ్య, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సాతూరి అనిల్, పెద్దపల్లి పట్టణ అధ్యక్షురాలు రామిల్ల శారద, పెద్దపల్లి మాజీ జడ్పిటిసి ఈర్ల కొమురయ్య, పెద్దపల్లి జడ్పిటిసి బండారి రామ్మూర్తి, పెద్దపల్లి పట్టణ మాజీ కౌన్సెలర్ మర్రిపల్లి సతీష్, సుల్తానాబాద్ మండల అధ్యక్షులు బోయిని రంజిత్, నాయకులు అల్లెపు చంద్రశేఖర్, బొంకూరి సాగర్, బొంకూరి అన్వేష్, ఎండి.సొహెల్, రమేష్, రిట్టం ప్రశాంత్, శ్రావణ్ తదితరులున్నారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకోవడమే కాంగ్రెస్ నైజం

రామగిరి-ప్రభాతవార్త



మండలంలోని సెంటినరికాలని మార్కెట్ చౌరస్తాలో మండల కాంగ్రెస్ ఆద్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నిర్ణయంలో భాగంగా మేనిఫెస్టోలోని ఆరు గ్యారెంటీలలో మహాలక్ష్మి పథకం కింద ఉచిత బస్సు ప్రయాణం కార్యక్రమాన్ని ప్రారంబించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి రాగానే మహిళలందరికి ఆర్టీసి బస్సులో ఉచిత ప్రయాణం కల్పిస్తామన్న మాటను కాంగ్రేస్ పార్టీ నిలబెట్టుకుందన్నారు.పదవి బాద్యతలు చేపట్టిన రెండ్రోజుల్లోనే అమలు చేయడం సంతోషంగా ఉందన్నారు.అనంతరం శ్రీపాధ భవన్ లో సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి కాంగ్రేస్ పార్టీ తీసుకున్న నిర్ణయానికి మహిళలందరికి కృతజ్ఞతలు తెలిపారు.తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియా గాంధీ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఐటిశాఖ మంత్రి శ్రీధర్‌బాబు ఫోటోలకు పాలభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :

కాల్వశ్రీరాంపూర్ తో పాటు ఆయా గ్రామాల్లో సోనియా గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నాయకులు శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. వీరితోపాటు తెలంగాణ ఉద్యమకారులు కూడా సోనియాగాంధీ జన్మదినాన్ని జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్యగౌడ్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడుగా జనవేన సదయ్య,సర్పంచి ఒరుగంటి కొమురయ్య,మాజీ జెడ్పిటిసి లంక సదయ్య, మాజీ ఎంపీటీసీ రావిసదానందం,పోశాల సదానందం,కలగన రమేష్,పనాస మల్లయ్య, వెల్తురు రమేష్,నాయకులు అల్లం దేవేందర్,బంగారు రమేష్,సబ్బని రాజమల్లు,మాదాసు సతీష్,ఎండి మున్నీర్,శివరామకృష్ణ,జనగామ రవి,పాలకాని కనుకయ్య, పొట్యాల మొండయ్య, ద్యాగేటి రామచంద్రం,రాణవేణ క్రాంతి,కనుకేష్,మేడి అశోక్‌గౌడ్,ఎండి రహీం ఖాన్,గోలి సుధాకర్,తదితరులు పాల్గొన్నారు.



## సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

పాలకుర్తి, ప్రభాతవార్త.



కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలను పాలకుర్తి మండలంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, కేశోరాం సిమెంట్ కర్మాగారం కాంట్రాక్ట్ కార్మికసంఘం అధ్యక్షుడు సూర సమ్మయ్య నేతృత్వంలో ఈ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా సూర సమ్మయ్య మాట్లాడుతూ సోనియా గాంధీ నేతృత్వంలో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, ఆమె దయతోనే తెలంగాణ ఏర్పడిందని, ఆమె ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని సూర సమ్మయ్య ఆకాంక్షించారు. తెలంగాణ ప్రజలు సోనియా గాంధీ రుణం ఏం చేసిన తీరదని అన్నారు. అనంతరం ఆయన కేక్ కట్ చేసి, స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ మరో ప్రధాన కార్యదర్శి పాత రవీందర్‌తోపాటు జయ్యారం ఎంపిటిసి గంగాధర రమేష్, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అరుకుల్ల సతీష్, కన్నాల, బసంతనగర్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు బూతగడ్డల రమేష్, గద్దల మహేందర్‌తోపాటు కాంగ్రెస్ క్రియా శీల నాయకులు సూర సంతోష్, రాణాపూర్ మాజీ సర్పంచ్ స్వరూప బాలసాని కుమార్, జిల్లా కాంగ్రెస్ పార్టీ జాయింట్ సెక్రటరీ గౌసియా బేగం, ఇతర కాంగ్రెస్ నాయకులు మాజీ ఉప సర్పంచ్ జ్యోతి శంకర్ తదితరులున్నారు.

## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

పెద్దపల్లి, ప్రభాతవార్త.



జిల్లా కేంద్రంలోని బస్టాండ్‌లో కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం ఆధ్వర్యంలో కాంగ్రెస్ అధినేయిత్రి సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ కార్డులో ఇచ్చిన మాట ప్రకారం రెండు పథ కాల అమలుకై సంతకాలు చేసిన ప్రారంభించిన సందర్భంగా వేడుకలను శని వారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలను నిర్వహించారు. ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్‌కు పూలమాలలు వేసి, శాలువాలు కప్పి సన్మానించారు. ప్రయాణికులకు స్వీట్లు పంపిణీ చేశారు. నాయకురాల్లు ఈర్ల స్వరూప, గొపగాని భాగ్యలక్ష్మి, సునీత, శోభ, ఉమా, చంద్రకళ, నాయకులు బొడ్డుపల్లి శ్రీనివాస్, మున్సిపల కౌన్సెలర్ బూతగడ్డ సంపత్, తాడూరి పుష్పకళ, శ్రీమాన్, కదర్ల శ్రీనివాస్, కటుకూరి సుధాకర్ రెడ్డి, గుర్రాల రాజు, ఈర్ల నరేష్, ఒడెలు యాదవ్, నక్క సంతోష్, నక్క సతీష్, చంద్రగిరి రవి, దూడం మూర్తి, రాజేశం, రామస్వామి తదితరులున్నారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి మృతి

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :

మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన గూడపు నర్సయ్య(60) అనే వ్యక్తి శనివారం పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై ఉమాసాగర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం గత కొంత కాలం నుండి తీవ్రమైన కడుపు నొప్పితో బాధపడుతుండగా చికిత్స నిమిత్తం వివిధ హాస్పిటల్‌లో తిరిగిన కూడా ఆరోగ్యం బాగు పడకపోవడంతో మద్యానికి బానిసయ్యాడు. కాగా గుర్తు తెలియని పురుగుల మందు తాగడంతో కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం వెంటనే మెట్‌పల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుని కూతురు హేమలత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## ఘనంగా సోనియా జన్మదిన వేడుకలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:



కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియాగాంధీ జన్మదిన వేడుకలు శనివారం గంభీరావుపేట మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహ్మద్ హమీద్ అధ్యక్షతన స్థానిక అమరవీరుల స్థూపం ఎదుట జన్మదిన వేడుకలను నిర్వహించారు. సోనియా జన్మదినం పురస్కరించుకుని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా హమీద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన దేవత సోనియాగాంధీ అని కొనియాడారు. సోనియాకు అనుకూలంగా నినాదాలు చేశారు. రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాట తప్పకుండా కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ ఇచ్చిన ఆరు గ్యారంటీలలో రాష్ట్ర ముఖ్య రేవంత్‌రెడ్డి రెండు గ్యారంటీలను అమలు చేశారన్నారు. ఇట్టి కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాపగారి రాజుగౌడ్, ఎంపీటీసీ పర్శరాములు, మహిళా మండలి అధ్యక్షురాలు మేడ రమణ, వార్డు సభ్యులు నుస్రత్, నాయకులు ఎడబోయిన ప్రభాకర్, అక్బరోద్దిన్, నర్సింలు, అంజాగౌడ్, గౌరి శంకర్, కొక్కు రాజం, గుడికాడి కుమార్, లచ్చయ్య, గడ్డపురం బిక్షపతి, అంజాగౌడ్, జంగం రాజు, ఎండి అజాం, అన్వర్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఎలిగేడులో సోనియా జన్మదిన వేడుకలు

ఎలిగేడ్,ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియా గాంధీ 77వ జన్మదినాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎలిఒగేడు మండల కేంద్రంలో సోనియా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్వీట్లును పంపిణీ చేసి సబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షులు సామ రాజేశ్వర్‌రెడ్డి,సర్పంచులు మాట్లాడుతూ నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన సోనియా గాంధీని తెలంగాణ ప్రజలు మరిచిపోవద్దన్నారు. తెలంగాణలో అధికారంలోకి వస్తే 6 గ్యారంటీలు అమలు చేస్తామన్న మాటను సోనియా జన్మదినం సందర్భంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించి ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు బూర్ల సింధుజ,శ్వేత,సంతోష్‌రావు,గొల్లె కావేరి భూమేష్,సింగిరెడ్డి,ఎల్లవ్వ,రాజేశ్వర్‌రెడ్డి,అర్చన,పెళ్లి వెంకటేశ్వరరావు,ఎలిగేడు ఉపసర్పంచి కె వెంకటేశ్వరరావు,మాజీ సింగిల్ విండో చైర్మన్లు శ్రీనివాస్‌రెడ్డి,సుధాకర్‌రెడ్డి,నాయకులు పుల్లారావు,బూర్ల సత్యం,వెంకటేశ్వరరావు,బూర్ల సత్యనారాయణ,మామిడాల రమేష్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాకు అంతరాయం

కేతేపల్లి,డిసెంబర్ 09, (ప్రభాతవార్త):

కేతేపల్లి మండల కేంద్రంలో ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని కేతేపల్లి విద్యుత్ ఏఈ గాబ్రియేల్ తెలిపారు. మండల కేంద్రంలో విద్యుత్ తీగలకు చెట్లు ఆనుకొని ఉన్నాయని వాటిని తొలగించే క్రమంలో విద్యుత్ అంతరాయం ఉంటుందని ఆయన వివరించారు.

## ప్రభుత్వమే ఆటో డ్రైవర్లను ఆదుకోవాలి

చిట్యాల, డిసెంబర్ 09, (ప్రభాతవార్త):

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్‌లో బస్సు లలో మహిళలకు ఉచిత ప్రయాణాన్ని కల్పించడం వలన రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి ఆటోలపై ఆధారపడినటువంటి కుటుంబా లను ఆదుకునే విధంగా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ ఎంఎస్ఎఫ్ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి చేకూరి గణేష్ మాదిగ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

## ప్రాథమిక ఉప ఆరోగ్యకేంద్రానికి టేబుల్ బహూకరణ

నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 9 ప్రభాతవార్త



నేరేడుచర్లలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వాసవి క్లబ్ మాజీ అధ్యక్షుడు కందిబండ శ్రీనివాసరావు రూ.2వేల విలువగల టేబుల్‌ని బహుకరించగా శనివారం వాసవి వనితాక్లబ్ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో వాసవి వనితాక్లబ్ అధ్యక్షులు కొత్త లక్ష్మణ్, వీరవెల్లి శ్రీలత, వనితాక్లబ్ ప్రధాన కార్యదర్శి పొలిశెట్టి సంధ్య, కోశాధికారి ఈగా భాగ్యలక్ష్మి, వాసవి క్లబ్ మాజీ అధ్యక్షులు ఊటుకూరు నటరాజ్, వాసవిక్లబ్ మాజీ ప్రధాన కార్యదర్శి పాల్వాయి గోపాలకృష్ణ, శ్రీవాణిస్కూల్ డైరెక్టర్ కొణతం సీతారాంరెడ్డి, పొలిశెట్టి శ్రీనివాస్, ఆరోగ్య సిబ్బంది పుష్ప, ఆశవర్కర్ సీతమ్మ పాల్గొన్నారు.

## ఉత్తమ్‌కు మంత్రి పదవి పట్ల హర్షం

హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 9 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ నియోజకవర్గ అభివృద్ధికాముకుడు, ఎమ్మెల్యే నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల మరియు నీటిపారుదల శాఖ మంత్రిగా నియమించినందుకు శనివారం హుజూర్‌నగర్ కాంగ్రెస్ నాయకులు ఇందిరాసెంటర్ వద్ద స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టిపిసిసి జాయింట్‌రాష్ట్ర కార్యదర్శి ఎండి. అజీజ్‌పాషా మాట్లాడుతూ మరోసారి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి రాష్ట్ర మంత్రివర్గంలో చోటు కల్పించడం వలన హుజూర్‌నగర్ నియోజకవర్గంలో అభివృద్ధి ఉరకలు వేయడంతోపాటు పెండింగ్ పనులన్నీ పూర్తవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఉత్తమ్‌కు మంత్రి పదవి ఇచ్చినందుకు కాంగ్రెస్ అధిష్టానంకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఐటి సెల్ ఉపాధ్యక్షుడు సుంకరి శివరాంయాదవ్, సమ్మెట సుబ్బరాజు, ఎం.ఎ.అబ్దుల్ మజీద్, పాశం రామరాజు, సైదులు, గొట్టెముక్కల రాములు, బొడ్డు గోవిందరావు, జాన్‌సైదా, జెలు, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు హర్షం

**మోతె, డిసెంబర్ 9, ప్రభాతవార్త:** ఆరు గ్యారెంటీల పథకంలో భాగంగా మహాలక్ష్మీ పథకాన్ని శనివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ కార్యకర్తలు మహిళలతో కలిసి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. పల్లె వెలుగు బస్సులో మహిళలు ఉచితంగా ప్రయాణించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ జన్మదినం పురస్కరించుకొని మహిళలకు మహాలక్ష్మీ పథకం ద్వారా పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్ బస్సులలో ఉచితంగా ప్రయాణం కల్పించడం పట్ల మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# నేరేడుచర్లకు చేరిన రేవంత్‌రెడ్డి అభిమాని శ్రీశైలం పాదయాత్ర

### - నేరేడుచర్లలో సన్మానించిన కాంగ్రెస్ నేతలు

నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 9 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి అయితే ఖమ్మంనుండి శ్రీశైలంవరకు పాదయాత్ర చేస్తానని మొక్కుకున్న రేవంత్‌రెడ్డి అభిమాని ఆర్టీసి డ్రైవర్‌వీరలింగయ్య చేపట్టిన పాదయాత్ర శనివారం నేరేడుచర్లకు చేరుకోగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనను ఘనంగా సన్మానించారు. ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం వెంకటాయపాలెం గ్రామానికి చెందిన వీర లింగయ్య ఖమ్మం ఆర్టీసి డిపోలో బస్ డ్రైవర్‌గా పని చేస్తున్నారు. రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి అయితే ఖమ్మం ఆర్టీసి డిపోనుండి శ్రీశైలంవరకు పాదయాత్ర చేస్తానని మొక్కుకున్నానని ఒంటరిగా శ్రీశైలం బయలుదేరి వెళుతున్నానని మొక్కిన మొక్కును రేవంత్‌రెడ్డి సంకల్పంతో శ్రీశైలంవరకు పాదయాత్ర చేస్తానని తెలిపారు. రేవంత్‌రెడ్డి అంటే నాకు చాలా అభిమానం, గౌరవం ఉందని అందుకే రేవంత్‌రెడ్డి కోసం శ్రీశైలంవరకు వెళుతున్నానని తెలిపారు. ఆయనకు స్వాగతం పలికి సన్మానించిన వారిలో కౌన్సిలర్ రణపంగు నాగయ్య, పట్టణ కాంగ్రెస్ నాయకులు పాలా వ్రెయి



కృష్ణమూర్తి, రాచకొండ అజయ్, గజ్జల కోటేశ్వరరావు, బాదె నాగరాజు, గుంటూరు శ్రీనివాస్, చారగుండ్ల వెంకటేశ్వర్లు, వాసా పల్లయ్య, ఇంజమూరి వెంకన్న, అమరారపు కార్తీక్, కొండా రాము, సంజీవ్, రంజాన్, సాయి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు సాహిత్య కళా ఉత్సవాలకు అబ్రహంకు ఆహ్వానం

వేములపల్లి, డిసెంబర్ 9 ప్రభాతవార్త:

అంతర్జాతీయ సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థ శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో డిసెంబర్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తాడేపల్లిగూడెంలో జరగనున్న ప్రపంచ తెలుగు సాహిత్య కళా ఉత్సవాలకు నల్లగొండ జిల్లా వేములపల్లి మండలం ఆమనగల్లు గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి, కవి కళాకారుడు వల ఒపట్ల అబ్రహాంకి ఆహ్వానం అందింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాకారులు కవుల ప్రోత్సాహం కోరుతూ ఏకధాటిగా 32గంటల పాటు సాహిత్య కళా ఉత్సవాలు జరుగుతాయని డిసెంబర్ 16, 17 తేదీల్లో తాడేపల్లిగూడెంలోని బుద్దాల కన్వెన్షన్ హాల్ నందు సాహిత్య కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ కత్తిమండ ప్రతాప్ సారధ్యంలో నిర్వహించే ఈ కార్యక్రమంలో భాగంగా ప్రపంచ కవితోత్సవం, సాహిత్య సదస్సులు, కళా ప్రదర్శనలు, పుస్తక ఆవిష్కరణలు, ప్రదర్శనలు తదితర సాహిత్య



సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా ప్రపంచ రికార్డును కైవసం చేసుకోనుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తన కవితా గానం వినిపించేందుకు గాను శ్రీశ్రీ సాహిత్య కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ కత్తిమండ ప్రతాప్ తనకు ఆహ్వానం అందించడం ఎంతో సంతోషంగా ఉందని ఒక కవిగా, రచయితగా, సామాజికవేత్తగా తనను గుర్తించి తనకు ఆహ్వానం అందించిన నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఉచిత బస్సును ప్రారంభించిన ఎమ్మెల్యే వీరేశం

### మహిళలకు కాంగ్రెస్ ఇచ్చిన గొప్పవరం

కట్టంగూర్, డిసెంబర్ 9, ప్రభాతవార్త

మహిళలకు ఆర్టీసి బస్సులో ఉచితంగా ప్రయాణ సౌకర్యాన్ని కల్పించడం గొప్ప వరమని నకిరేకల శాసనసభ్యులు వేముల వీరేశం పేర్కొన్నారు. శనివారం సాయంత్రం కట్టంగూర్‌లో మహిళలకు తెలంగాణ ప్రభుత్వం అందించే ఉచిత బస్సు ప్రయాణాన్ని ఆయన మహిళలచే కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీరేశం మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన రెండు రోజుల్లోనే రెండు గ్యారెంటీలకు శ్రీకారం చుట్టిందని, ఆర్టీసీ బస్సులలో మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మహిళా సాధికారత దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం తొలి అడుగులు వేశారని, తెలంగాణ స్థానిక మహిళలు, విద్యార్థినిలు, ట్రాన్స్ జెండర్ లకు బస్సు ప్రయాణం ఉచితంగా రాష్ట్ర పరిధిలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ప్రయాణం చేసే అవకాశం కల్పించారన్నారు, పల్లె వెలుగు ఎక్స్ప్రెస్, సిటీ ఆర్డినరీ, సిటీ మెట్రో ఎక్స్ప్రెస్ సర్వీసులలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం జరిగిందని, మహిళలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే వీరేశం పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య, మాజీ జడ్పీటిసి, ఎంపిటిసి2 మాద యాదగిరి,



మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్యగౌడ్, మాజీ ఎంపిపి రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్, చెరుకు యాదగిరి, కొంపెల్లి యాదయ్యగౌడ్, మిట్టపల్లి శివశంకర్, రెడ్డిపల్లి వీరస్వామి, ముక్కాముల శేఖర్, గోశిక అంజన్‌కుమార్, సోమగాని రామకృష్ణ, గుండు పరమేష్‌గౌడ్, బుచ్చాల వెంకన్న, గుండు శేఖర్, ఐతగోని సైదులు, బొల్లేపల్లి ఎంపిటిసి వల్లపు నాగలక్ష్మి, మాజీ ఎంపిటిసి మాద పద్మ, మహిళా కాంగ్రెస్ నాయకులు కంకణాల శోభారాణి, ఐతగోని యూస్సీ నర్సింహగౌడ్, ఐతగోని సైదమ్మ పెద్దఎత్తున మహిళలు పాల్గొని బస్సులో ప్రయాణం చేశారు.

# ఉచిత ప్రయాణం మహిళలు సద్వినియోగం చేసుకోవాలి

### -మహిళా బస్సు ప్రారంభించిన ఎడిఎ నాగమణి, డిఎస్‌పి వెంకటగిరి

మిర్యాలగూడ, డిసెంబర్ 9 ప్రభాతవార్త

మహాలక్ష్మి పథకంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం సద్వినియోగం చేసుకోవాలని మిర్యాలగూడ ఎడిఎ పోరెడ్డి నాగమణి, డిఎస్‌పి వెంకటగిరిలు కోరారు. శనివారం మిర్యాలగూడ ఆర్టీసి డిపోలో ఆర్టీసి బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం పథకాన్ని వారు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ మహిళల ఎదుగుదలకు ఉచిత ప్రయాణం దోహదపడుతుందని, సురక్షిత గమ్యస్థానానికి ఆర్టీసి సంస్థ వెన్నుదన్నుగా నిలుస్తుందని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణ సౌకర్యాన్ని మహిళలు విద్యార్థులు, ట్రాన్స్‌జెండర్లు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సంస్థ అభివృద్ధికి తమతో పాటు కుటుంబ సభ్యులు ఆర్టీసి బస్సుల్లోనే ప్రయాణించే విధంగా మహిళలు చొరవ చూపాలని కోరారు. తొలి సారిగా ఉచిత ప్రయాణం చేయడం పట్ల మహిళా ప్రయాణికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ బొల్లేద్దు పాల్, టూటౌన్ సిఐ నర్సింహ్మారావు, ట్రాఫిక్ ఎస్ఐ బండి మోహన్‌బాబుయాదవ్, ఎస్ఐ రాంబాబు, కౌన్సిలర్ పందిరి అనిత, ఆర్టీసి కార్మికులు అఖిల్, శ్రీనివాస్, ఎక్బాల్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

